# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 3 | ఫిబ్రవరి, 2021 | పుటలు 24


## ఈ సంచికలో...


**2, 3 లో...** సమాజ వార్తవాహిని

పి.ఎఫ్ సభ్యుడిగా మంత్రి రాజశేఖర్ • అడవి బాపి రాజు పుస్తకం విడుదల • "పద్మశ్రీ" ఫస్ట్ లుక్ • c/o కంచరపాలెం లో ప్రణీత • ఏక్ సైతాని బంగళాయూట్యూబ్‌లో సంచలనం

**4 లో...** కీర్తి కిరీటాలు

విశిష్ట వైద్య శిరోమణి • కోడింగ్ విజార్డ్ • భీమారావు పేరుతో అవార్డు • ఉత్తమ PRO • కృష్ణం వందే జగద్గురుంకు గుర్తింపు

**5 లో...** సంపాదకీయం,ముఖాముఖీ

డా భీమా రావు గారితో ఇంటర్వ్యూ





**6, 7 లో...** బహిరంగ వేదిక

కరోనా టీకా • శ్రీశైలం • మాత బల్లేశ్వరి మందిరం

**8 లో...** ఆలంబన క్షేత్రం

దాతృత్వపు కార్యక్రమాలు • సాయి కిరణ్ పరివారానికి సహాయం

**9-18 లో...** సౌభ్రాతృత్వ పేజీలు

ఛత్తీస్ గఢ్ • పశ్చిమ బెంగాల్ • ఆంధ్ర ప్రదేశ్ • తెలంగాణ • ఎ.ఐ.పి. ఎస్. కె. ఎ • కలం స్నేహితులు • బిజినెస్ మాన్

**19 లో...** ప్రతిభాస్థలి

వాండ్రంగి వాసంతిగారి చిత్ర లేఖనం

**20 లో...** భువన కరణం

డా. చౌదరిప్రసాద్ గారిపై ప్రత్యేక వ్యాసం





**21,22 లో...** వివాహ వేదిక

**23 లో...** మన సాంప్రదాయ సంపద

**24 లో...** ఐక్యవేదిక విశేషాలు


# ఓ బి సి జాబితాలో చేర్పించడానికి కృషి


1993 లో, సుప్రీం కోర్టు సిఫార్సు మేరకు, కేంద్ర ప్రభుత్వం జాతీయ వెనుక బడిన తరగుతుల కమీషన్ (NCBC) ఏర్పాటు చేసినప్పటినించి, మన కుల నాయుకులు ఓబిసి కోసం ప్రయత్నాలు సాగించారు. అప్పటి ప్రధాన మంత్రి శ్రీ పి వి నరసింహారావు గారిని, మరల 2010 లో శ్రీ మన్మోహన్ సింగ్ గారికి కలిసి మెమొరాండం లు ఇవ్వడం జరిగింది.

పార్లమెంట్ NCBC కు రాజ్యాంగ ప్రతిపత్తిని 2018 లో కల్పించి, 2019 లో శ్రీ భగవాన్ లాల్ సహని చైర్మన్ గా, శ్రీ తల్లోజు ఆచారి, ఇతరులు సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం ఓ బి సి కోసం కృషి మరింత ఊపు అందుకొంది.

శ్రీ తల్లోజు ఆచారి గారు తెలంగాణ వారు కావడం, వారికి శ్రీ డీవి కృష్ణారావు గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ శిష్ట కరణ నాయుకులు మన కులం గురించి ఇచ్చిన విన్నపాలు ఫలితంగా 25 ఆగష్టు 2019 లో విశాఖపట్నం లో జరిగిన మహా సభలో శిష్ట కరణ సామాజిక వర్గాన్ని ఓ బీ సీ లో చేర్చగలనని ఆచారి గారు ప్రమాణం చేశారు.

తదుపరి, 2021 జనవరి 10 వ తేదీన శ్రీకాకుళంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారి ప్రభుత్వ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా శ్రీ తల్లోజు ఆచారి గారు విచ్చేసి, మన కులానికి ఓ బీ సీ వచ్చే సమయం ఆసన్నమైందని చెప్పారు.

తాజాగా, NCBC కమీషన్ చైర్మన్ శ్రీ భగవాన్ లాల్ సాహ్నీ గారిని, కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారి సమక్షంలో, 2021 ఫిబ్రవరి 4 నాడు ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ ఓ బి సి సాధనసమితి, కన్వీనర్ శ్రీ మురహరి రావు సింహగిరి పట్నాయక్ గారు కలిసి. మన కులాన్ని కేంద్ర ఓ బి సి జాబితాలో చేర్చడం గురించి చర్చించి. ఈ వారంలో వారి సిఫార్సులను సామాజిక న్యాయశాఖా మంత్రిగార్కి పంపుతామని అని తెలియ పరచడం జరిగింది.



## ఈ రోజు రాత్రి షణ్ముఖ ప్రియకు ఓటేద్దాం

బంధుమిత్రులకు మనవి... ఈరోజు అనగా తేదీ 7-ఫిబ్రవరి-21 ఆదివారం రాత్రి 8 గంటలకు సోనీ టీవీ ఇండియన్ ఐడల్ లో షణ్ముఖప్రియ మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనను చూసి, ఓట్లు వేయగలందులకు కోరుతున్నాము.

### ఓటు వేసే విధానం

1. సెల్ ఫోన్ లో ప్లే స్టోర్ నుంచి సోనీ లివ్ (SONY LIV) ఏప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి.
2. సోనీ లివ్ ఏప్ ను ఓపెన్ చేసి ఇండియన్ ఐడల్ బేనర్ ను క్లిక్ చేయాలి.
3. ఓట్ నౌ (VOTE NOW ) ను క్లిక్ చేయాలి.
4. షణ్ముఖప్రియ ఫొటోను క్లిక్ చేసీ, సబ్ మిట్ (SUBMIT) చేయాలి.ఇలా 50 సార్లు చేసి ప్రతీ ఒక్కరూ వారి సెల్ ఫోన్ ద్వారా 50 ఓట్లు వేసి షణ్ముఖప్రియ ను ఆశీర్వదించగలందులకు మనః పూర్వకంగా కోరుకుంటున్నాము.

గమనిక: మీ అమూల్యమైన ఓట్లును ఈ రోజు రాత్రి 8 గంటల నుండి రాత్రి 12 గంటల లోపున మాత్రమే వేయవలెను. ఓటింగ్ లైన్లను రాత్రి 12 గంటలకు ముగిస్తారు.


## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురించి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీ లో).

# సమాజ వార్తవాహిని

## పి.ఎఫ్ సభ్యుడిగా మంత్రి రాజశేఖర్ నియామకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్, రీజనల్ కమిటీ యొక్క పున:నిర్మాణం కొరకు కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం 04, జనవరి, 2021 నాడు జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో శ్రీ మంత్రి రాజశేఖర్ గారిని కమిటీలో ఉద్యోగుల ప్రతినిధిగా నియమించింది.

ఆర్ఎన్ఐఎల్ కేంద్ర ప్రధాన కార్యదర్శిగా, ఐఎన్‌టియుసి వైజాగ్ జిల్లా అధ్యక్షుడుగా, మరియు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శిగా ఉన్నందున శ్రీ రాజశేఖర్ గారికి ఇది ఎంతో అర్హమైన గౌరవం.



శ్రీ రాజశేఖర్ గారికి లేఖ శుభాకాంక్షలు.

## మన జనాభా అంచనాకు ప్రయత్నాలు

ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం కార్పొరేషన్ ఏర్పాటు చేసేటప్పుడు ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు అరవై తొమ్మిది వేల మంది మాత్రమే శిష్టకరణాలు ఉన్నారు అని చెప్పడంతో, మన జనాభా అంచనా వేసేందుకు కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు రాష్ట్రంలో గల అన్ని శిష్టకరణసంఘాల వారికీ వారి లెటర్ హెడ్ లోగాని, టైపుచేసిగాని వారివారి ప్రాంతాల్లో ఉన్న శిష్టకరణాల జనాభాను అంచనాగా లెక్కవేసి ఈ క్రింది ఫార్మాట్ లో తయారుచేసి అధ్యక్ష, కార్యదర్శుల సంతకాలతో వారికి పంపించవలసినదిగా కోరారు.

| | |
|---|---|
| మా శిష్టకరణసంఘం తరపున మా ఆధ్వర్యంలో ఉన్న ప్రాంతాలలోని శిష్టకరణాల జనాభా వివరాలను పొందుపరుస్తున్నాము.<br>A. మా సంఘం సేవలందిస్తున్న గ్రామాలు..మండలాలు..ప్రాంతాలు.. వార్డుల పేర్లు :<br>జిల్లా:<br>మండలం:<br>గ్రామాల/ పట్టణాల పేర్లు:<br>వార్డులపేర్లు:<br>B. ఆ ప్రదేశాల్లో ఉన్న శిష్టకరణ జనాభా వివరాలు<br>1. శిష్టకరణ కుటుంబాల సంఖ్య: | 2. శిష్టకరణాల్లో వయోజనులు మొత్తం మగవారి సంఖ్య:<br>3. మొత్తం ఆడవారి సంఖ్య:<br>4. మొత్తం 18 సంవత్సరాలలోపు పిల్లల సంఖ్య:<br>5. మొత్తం శిష్టకరణ కుటుంబాలలో పేద కుటుంబాల సంఖ్య:<br>6. మధ్యతరగతికుటుంబాల సంఖ్య:<br>ఈ వివరాలు మా సంఘం నిపుణుల అంచనా ప్రకారం వేసినది అని తెలియజేస్తున్నాము.<br>తేదీ:<br>అధ్యక్షులు కార్యదర్శి<br>(సంఘం రబ్బరు స్టాంపు వేయాలి) |

మరో వైపు, ఈ మధ్య ఏర్పాటైన "శిష్టకరణం యువత ఆంధ్ర ప్రదేశ్" సభ్యులు, శ్రీ మానాపురం సురేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో, శిష్టకరణం కుటుంబాలలో ఉన్న అందరి వివరాలను సేకరించడానికి గూగుల్ ఫారం అనే ఒక డేటా షీట్ ను విశాఖపట్నం చెందిన "పూజా పట్నాయక్" చేత తయారుచేయించి, వివిధ శిష్టకరణం గ్రూపులలో ఈ డేటా షీట్ ను పంపించి.. శిష్టకరణం కుటుంబాల జాబితాను వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నారు. నిరుద్యోగులు ఎంత మంది ఉద్యోగులు ఎంతమంది బిజినెస్ చేస్తున్న వారు ఎంతమంది వివాహితులు అవివాహితులు చదువుకున్నవారు చదువు లేని వారు ఇలా అన్ని కేటగిరీల వివరాలు సేకరించి ప్రభుత్వం వారికి సవివరమైన నివేదిక అందించాలని వీళ్ళ కోరిక.

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, చిత్తూరు, నెల్లూరు ఇలా ప్రతి జిల్లాలోనూ తమ కార్యకర్తలతో ఈ డేటా సేకరణకు ప్రతి సంఘాన్ని వ్యక్తిగతంగా కలిసి వారిద్వారా ఆయా కుటుంబాల వివరాలను సేకరిస్తున్నారు.

*గూగుల్ ఫారం లింక్:*

https://forms.gle/YpH74YsoAhMFkQJ27


## అడవి బాపి రాజు పుస్తకం విడుదల

పక్కి రవి శేఖర సత్యన్నారాయణ మూర్తి అధ్యక్షులుగా ఉన్న తెలుగు భారతి సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో అడవి బాపిరాజు కవితా సంకలనాన్ని మున్సిపల్ కమిషనర్ ఎం.ఎం. నాయుడు గారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రగతిశీల మార్గంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా తన ప్రమాణాలను పెంచుకుంటూ తన రచనలను భావితరాలకు అందించిన ప్రముఖ రచయిత అడవి బాపిరాజని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుల్లెల శ్రీనివాసరావు, లోక్‌సత్తా నాయకులు ఆకుల దామోదరరావు, న్యాయవాది తుమరాడ గంగాధర్, పట్నాయకుని ప్రసాదరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.



బాపిరాజు నవలలకు ఎనలేని ఆదరణ



అడవి బాపిరాజు పుస్తకావిష్కరణ



అడవి బాపిరాజు పుస్తక ఆవిష్కరణ



అడివి బాపిరాజు పుస్తక ఆవిష్కరణ : కమీషనర్



అడవి బాపిరాజు పుస్తకావిష్కరణ

## ముగ్గుల పోటీ నిర్వహించిన తెలుగు భారతి

తెలుగు భారతి సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం ముగ్గుల పోటీ పెట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సుమారు నూట ఆరు మంది పాల్గొన్నారు అని తెలుగు భారతి సాహిత్య సేవ సంస్థ అధ్యక్షుడు పి.ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. ఈ ముగ్గుల పోటీకి. న్యాయ నిర్ణేతగా డా.మురహరి ఉమా గాంధీ న్యాయనిర్ణేతగా వున్నారు.

అందులో 10 మంది విజేతలు గా ప్రకటించడం జరిగింది

1.ఏ. వినీల 2.పోలుమహంతి శ్రీదేవి. 3.కే సునీత 4.వైష్ణవి 5.వి.జీవన జ్యోతి 6.విజయ దుర్గ 7.డి స్వప్న 8.ఏ.అయిత అనిత. 9.పి. శారద 10.వలెపే సత్య నీలిమ ఎంపికైనట్లు తెలిపారు.



# సమాజ వార్తవాహిని

## "పద్మశ్రీ" ఫస్ట్ లుక్ బ్యానర్ ఆవిష్కరణ

నూతన సంవతస్రం ఆరంభం సందర్భంగా పద్మశ్రీ ఫిల్మ్ ఫస్ట్ లుక్‌ను రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జనవరి 1 ఉదయం ఆయన కార్యాలయంలో జరిగిన ఒక కారయ్కరిమంలో, ఆవిషకిరించారు.

'పదమ్ శ్రీ' షూటింగ్‌లో కొంత భాగాన్ని హైదరాబాద్, ఆలంపూర్‌లో జరపగా, అత్యధిక భాగం తృప్తి రిసార్ట్స్‌లోని అందమైన ప్రదేశాల్లో జరిపారు. అంతా కొత్తవారితో రూపొందిస్తోన్న ఈ కామెడీ ఓరియెంటెడ్ యాక్షన్ హారర్ మూవీకి తృప్తి రిస్టార్ట్స్‌లో చిత్రీకరించిన సన్నివేశాలు ఎస్సెట్ అవుతాయని డైరెకటర్ పట్నాయక్ చెప్పారు. అలాగే ఈ చిత్రంలో గ్రాఫిక్స్‌కు కూడా ప్రాధాన్యం ఉందని తెలిపారు.

ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ, తన నియోజకవర్గం లోనే ఉన్న తృప్తి రిసార్ట్స్ లో చిత్ర అధిక భాగం షూటింగ్ జరగడం, తృప్తి రిసార్ట్స్ సినిమా స్టూడియోగా మార్పు చెందుతూ, స్థానికులను సినిమా ఫీల్డ్ వారిగా మార్చడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పీవీజీ కృష్ణంరాజును అభినందించారు.

ఈ చిత్ర నిర్మాణంలో పాల్గొన్న మన శిష్టకరణాలు:




హీరో పక్కి కిషోర్, ఇంకొక హీరో అల్లిన హర్ష, మరొక హీరో సదాశివుని శ్రీను, ఒక హీరోయిన్ రావి పల్లి సంధ్యారాణి, ఒక నెగిటివ్ రోల్ మరుపల్లి సతీష్ పట్నాయక్, చలపతి, ఇలా మరొక 15 మంది చిన్న పెద్ద కరణం నటీనటులతో పాటు, గ్రాఫిక్స్ సదాశివుని శివకుమార్ కశ్యపు, ఆర్ట్ మణిపాత్రుని నాగేశ్వరరావు, లిరిక్స్ బసంగి సురేష్ కుమార్, డాక్టర్ డబ్బీరు గోవిందరావు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్ పక్కి వెంకట సురేష్, పక్కి హారిక, ఇలా మరో పది పదిహేను మంది టెక్నీషియన్స్ లతోపాటు, ఒక డబ్బింగ్ ఆర్టిస్ట్ కొండవలస జగదేవ్, ఛార్టర్డ్ అకౌంటెంట్స్ కస్స వేణుగోపాల్, రాజేంద్ర పట్నాయక్, లీగల్ అడ్వైజర్ కరణం మురళీధర్. కథ మాటలు స్క్రిన్ప్లే, దర్శకత్వం యస్ యస్ పట్నాయక్, నిర్మాత సదాశివుని శిరీష.

## "c/o కంచరపాలెం" సినిమా లో మన ప్రణీత పట్నాయక్



ఈ ఏడాది న్యూయార్క్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు తెలుగు నుంచి ఎంపికైన సినిమా 'C/O కంచరపాలెం'. దర్శకుడు వెంకటేశ్ మహా ఈ చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయం అయ్యారు. సుబ్బారావు, రాధ బెస్సీ, కేశవ కర్రీ, నిత్య శ్రీ, కార్తీక్ రత్నం, విజయ ప్రవీణ, మోహన్ భగత్, ప్రణీత పట్నాయక్ వీళ్లే ఈ సినిమాలో నటీనటులు. ఈ పేర్లు ఎక్కడా విన్నట్టే కాదు.. ఎక్కడా చూసినట్టు కూడా అనిపించదు. ఎందుకంటే వీళ్లంతా కొత్తవాళ్లు. వీళ్లే కాదు ఈ సినిమాలో నటించిన 52 మంది కొత్తవాళ్లే. అంతేకాదు వాళ్లందరూ 'కంచెరపాలెం' ప్రాంతవాసులే కావడం 'C/O కంచరపాలెం' మూవీ ప్రత్యేకత.

కథలోకి వెళ్తే.. కంచరపాలెం అనే ఊరిలో నాలుగు భిన్న వయస్సుల ప్రేమజంటల కథే 'C/O కంచరపాలెం'. రాజు (సుబ్బారావు) గవర్నమెంట్ ఆఫీస్‌లో అటెండర్. 49 ఏళ్లు వచ్చినా.. పెళ్లి చేసుకోకుండా ఒంటిరిగానే ఉండిపోతాడు. అదే ఆఫీస్‌కి అధికారిగా ఒడిశా నుండి బదిలీ మీద వస్తుంది రాధ (రాధ బెస్సీ). భర్త చనిపోయిన ఆమెకు 20 ఏళ్ల కూతురు ఉంటుంది. యాభై ఏళ్లు దగ్గర పడుతున్నా రాజుకి పెళ్లి కాకపోవడంతో ఊర్లో అందరూ ఆయన గురించే మాట్లాడుతుంటారు. అదే టైమ్‌లో రాజు ప్రవర్తన నచ్చి అతని ప్రేమలో పడుతుంది రాధ.

రెండో జంట.. జోసెఫ్ (కార్తీక్ రత్నం), భార్గవి (**ప్రణీత పట్నాయక్**). జోసెఫ్ క్రిస్టియన్ టీనేజ్ కుర్రాడు. కంచరపాలెంలో అమ్మోరు జిమ్ ఓనర్ దగ్గర పనిచేస్తూ.. సెటిల్ మెంట్‌ల పేరుతో గొడవలకు వెళ్తుంటాడు. అనుకోకుండా బ్రాహ్మణుల అమ్మాయి భార్గవితో గొడవపడి.. ఆ తరువాత ఇద్దరూ ప్రేమలో పడతారు.

## దుగ్గివలస దివాకర్ గారి "ఏక్ సైతాని బంగళా" యూట్యూబ్‌లో సంచలనం

మన కుల దర్శకుడు శ్రీ దుగ్గివలస. దివాకర్ గారు దర్శకత్వం చేసిన హిందీ సినిమా "ఏక్ సైతాని బంగళా" డిసెంబర్ 25న యూట్యూబ్ లో రిలీజ్ చెయ్యడం జరిగింది, రిలీజ్ ఐనా 8 గంటలలో 40000 views వచ్చాయి, ఈ నివేదిక రాసిన నాటికీ 3 వారాలలో 250 వేల views తో యూట్యూబ్ లో ఒక చిన్న సంచలనం సృష్టించింది.

సారాంశం: సూర్య ఆధునిక ప్రపంచంలో దెయ్యాల ప్రామాణికతపై పనిచేస్తున్న పీహెచ్‌డీ విద్యార్థి. అతను స్వప్న అనే అందమైన అమ్మాయి ప్రేమలో పడతాడు. కాలక్రమేణా కొన్ని భయంకర సంఘటనలు జరగడంతో తాను ప్రేమిస్తున్న అమ్మాయి వాస్తవానికి మారువేషంలో దెయ్యం అని సూర్య తెలుసుకుంటాడు. మిగిలిన కథ. సూర్యను తన ప్రేమలోకి దింపిన స్వప్న ఉద్దేశ్యం ఏమిటి? ఆమె చరిత్ర-నేపథ్యం ఏమిటి?



# కీర్తి కిరీటాలు

## "విశిష్ట వైద్య శిరోమణి"

సమాజ శ్రేయస్సు కోసం అనేక వైద్య శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు తమ వంతు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ప్రజావైద్యుడు డా. కుప్పిలి సురేష్‌బాబుకు సావిత్రిబాయి పూలె విశిష్ట వైద్య శిరోమణి పురస్కారం లభించింది.

గిరిజన, పట్టణ, నిరాశ్రయుల గృహాల్లో, వృద్ధాశ్రమంలో, ప్రేమసమాజం, అనాథ ఆశ్రమంలో చేసిన ఉచిత వైద్య సేవలకు గాను సావిత్రిబాయి పూలె ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ సురేష్‌బాబును ఘనంగా సత్కరించి మెమెంటో, ప్రశంసాపత్రాన్ని ట్రస్ట్ ఛైర్‌పర్సన్, ఫౌండర్ డా. సీతామహాలక్ష్మి, తదితర అతిథుల చేతుల మీదుగా అందించారు.



## 7 సంవత్సరాల కోడింగ్ విజార్డ్



ఒడిశాలోని బలంగీర్ లో ఉన్న మన సమాజానికి చెందిన 7 ఏళ్ల చిన్నవాడు మైక్రోసాఫ్ట్ టెక్నాలజీ అసోసియేట్ ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణుడైనట్లు ద న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్ లో ఒక నివేదిక పేర్కొంది. సాంకేతిక రంగంలో ఉపాధి బాటను ప్రారంభించాలనుకునే వారికి ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్.

ఈ చిన్నవాడి పేరు వెంకట్ రమణ్ పట్నాయక్. 7 ఏళ్ల వయస్సున్న ఇతను మూడో తరగతి విద్యార్థి. వైట్ హాట్ వివరాలకు:

Odisha's 7-year-old wonder kid clears Microsoft Technology Associate examination- The New Indian Express

## డా. రఘుపాత్రుని భీమారావు గారి పేరుతో ఒక అవార్డు

ఒడిషా రాష్ట్రంలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేసి పదవీవిరమణచేసిన మన శిష్టకరణ ప్రముఖులు, భువనేశ్వర్ శిష్టకరణసంఘ నాయకులు అయిన డా. రఘుపాత్రుని భీమారావు గారి పేరుతో ఒక అవార్డును స్థాపించినట్లు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్. ఒడిషా సెంటర్ వారు 21-1-2021 నాడు తెలిపారు.

డా.రఘుపాత్రుని భీమారావు అవార్డు అనేపేరుతో 2021 సం. నుంచి ప్రతీ సంవత్సరం మినరల్ ప్రాసెసింగు ఇంజనీరింగు లో చక్కని శాస్త్రీయ వ్యాసాలు రాసిన వారికి ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు.



## సదాశివుని వరదరాజుకు ఇండియన్ పోలీస్ మెడల్

విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ సదాశివుని వరదరాజు ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. 1985 ఎస్ ఐ బ్యాచ్ కు చెందిన వరదరాజు ఎక్కువగా విశాఖ రేంజ్ లో పని చేశారు. డీఎస్పీగా ఉద్యోగ ఉన్నతి పొందిన తర్వాత ఆయన తెలంగాణ ప్రాంతంలో విధులు నిర్వహించారు. తదుపరి అదనపు ఎస్పీగా ఉద్యోగం పొందిన తర్వాత రాజమండ్రి అదనపు ఎస్పీగా పని చేశారు.



## అల్లెన వెంకట జనార్దనరావు గారి గ్రంథానికి గుర్తింపు

ప్రముఖ రచయిత, జిల్లా విశ్రాంత రిజిస్ట్రార్ అల్లెన వెంకట. జనార్దనరావు రాసిన 'కృష్ణం వందే జగద్గురుమ్' గ్రంథానికి ఆగ్రతాంబూలం లభించింది. 2020-2021 సంవత్సరానికి ఈ గ్రంథాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల గ్రంథాలయ సంస్థలు కొనుగోలు చేసేందుకు అనుమతి పొందింది. ఈ మేరకు రాష్ట్ర పౌర గ్రంథాలయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనార్దనరావు ఇప్పటివరకు 15 గ్రంథాలను రచించి సాహిత్య రంగానికి వన్నె తెచ్చారు.



## ఉత్తమ P.R.O.

వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ (VJF) వారు శ్రీ దశమంతరావు సాయిబాబ గారిని ఉత్తమ పౌరసంబంధాల అధికారి (Best Public Relations Officer) గా "ప్రతిభకు పురస్కారం"నకు ఎంపికచేశారు.

10 -1- 2021 ఆదివారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు శ్రీ ఏ విజయసాయి రెడ్డి గారి చేతుల మీదుగా సన్మానం చేసి అవార్డును ప్రధానం చేశారు.



## విశాఖ స్టీల్ కోవిడ్ వారియర్

మన శిష్టకరణ నాయకులు మన శిష్టకరణ ఉక్కు దిగ్గజాలలో ఈయన ఒకరు. ఆయనే మన సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ గారు.

కరోనా కోవిడ్ 19 గరిష్ట దశ లో వున్నపుడు కరోనా వైరస్ కే భయం పుట్టించే ఎన్నో లఘు చిత్రాలు తీసి ప్రజలకు అవగాహన సృష్టించి ఎంతో సేవ చేసిన మన దివాకర్ గారికి విశాఖ స్టీల్ ప్లాంట్ సీఎండీ గౌ శ్రీ పి కె రథ్ గారి చేతులు మీదుగా కోవిడ్ వారియర్స్ హానర్ సర్టిఫికెట్ ఇచ్చి గౌరవించారు.



## గణతంత్ర దినోత్సవ ప్రశంస విజేతలు

72వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పూర్వకమైన సేవలకు మరియు కోవిడ్-19 ఫ్రంట్ లైన్ వారియర్స్ గా పనిచేసినందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలివ్వడం ఇవ్వడం జరిగింది. అలా గుర్తింపుపొందిన మన శిష్టకరణ ఉద్యోగులు వీరు. ..

1. శ్రీకాకుళం జిల్లా డిస్ట్రిక్టు రెవెన్యూ ఆఫీసరు, శ్రీ బలివాడ దయానిధిగారు
2. ఏలూరు రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంటు ఆఫీసు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, శ్రీ సదాశివుని వరదరాజు గారు
3. పాలకొండ నగరపంచాయితీ కమిషనర్ శ్రీ బి యమ్ శివప్రసాద్ గారు
4. రామభద్రపురం పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ బివిజె పాత్రోగారు
5. బొబ్బిలి సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీ బలివాడ గౌరీశంకరరావు గారు
6. ఆమదాలవలస మండల పరిపాలనాధికారి శ్రీ యమ్ రవీంద్రబాబుగారు



REPUBLIC DAY, 2021

Appreciation Certificate for Frontline Covid Warriors

SRIKAKULAM DISTRICT

I place on Record my deepest appreciation and regards for you Sri/Smt. B Dayanidhi, District Revenue Officer, Srikakulam for the dedication and focus with which you have carried out your responsibilities in Management of Covid-19 Pandemic. You have discharged your duties in a challenging environment with highest degree of Professionalism. I am sure that you will continue to contribute similarly to the process of Nation Building in future as well.


Date : 26-01-2021

(J.Nivas, I.A.S.,)
Collector and
District Magistrate, Srikakulam

## సంపాదకీయం

# మనం - మన ఆలోచనలు

2021 నూతన సంవత్సరం, సందడుల సంక్రాంతి వచ్చి వెళ్లిపోయాయి. సంవత్సరాలు వస్తుంటాయి, పోతుంటాయి. అదే విధంగా మనుషుల జనన, మరణాలు కూడా. కానీ మానవత్వం, విలువలు తో కూడిన మనుషులు మాత్రం కలకాలం అందరి గుండెల్లో చిర కాలం ఉండిపోతారు. మన శిష్ట కరణాలలో కూడా మహనీయులు చాలా మంది ఉన్నారు, కానీ వారి జీవితాలు చరిత్ర పుటలలో కనిపించకపోవడానికి కారణం మనలో మనకు ఐక్యతా లోపం అని చెప్పడం కంటే, మనలోని ఈర్ష్య ద్వేషాలే కారణం అని చెప్పవచ్చు. ఒకరికి పేరు వస్తే, ఇంకొకరికి గిట్టదు. అంతా నేనే, నాకే



అన్ని తెలుసు, ఇతరులకు ఏమి తెలియదు అనే 'స్వా' భిమానమే మన సామాజిక వర్గ ఎదుగుదలకు, వ్యక్తుల అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తుంది అనే నగ్న సత్యాన్ని అందరూ ఒప్పుకు తీరవలసిందే. ఇతర సామాజిక వర్గాల్లో, ఒక వ్యక్తి ఎదుగుదలకు ఆ వర్గంలోని ఇతర వ్యక్తులు సహాయపడుతూ, ఆ వ్యక్తిని చరిత్ర పుటల్లోకి ఎక్కడానికి కృషిచేస్తారు. పైకెదిగిన వ్యక్తి ఇతర వ్యక్తులను పైకి తీసుకువస్తాడు. కానీ మనలో ఆ సామరస్యం కనిపించదు. దానికి కారణం మనలో పేరుకు పోయిన అభద్రతా భావమే.

ఇంకా కొంచెం లోపలికి వెళ్తే, కొన్ని కులాల ఆధిపత్యంలో, రాజకీయ, సినిమా/సమాచార, వ్యవసాయ, ఆర్థిక రంగాలు ఉండడం వలన, నేటి మన యువత తమ కులాన్ని చెప్పుకోవడానికి కూడా సంశయిస్తున్నారు. పురాణాలలో చెప్పబడిన చతుర్వర్ణాలలో మనం లేకపోయినా, అగ్రవర్ణాలకు అతీతంగా తెలివి తేటలు, బుద్ధి కుశలతతో, ఇతర సామాజిక వర్గాలకు కూడా నైపుణ్య పరమైన సలహాలనిస్తూ, అగ్రగామిగా నిలిచి ఉన్నాం అని మరచిపోకూడదు. మనలో కూడా నాటి కుమారి శతక రచయిత కుప్పిలి వెంకట నరసింహ కవి, బలివాడ కాంతారావు, గణేష్ పాత్రో (కవులు), అమర్నాథ్, వైజాగ్ ప్రసాద్ (నటులు), ఇంకా నాటక రంగం లో ప్రసిద్ధి చెందిన నటులు, నక్సల్ బరి ఉద్యమంతో ప్రజల కోసం పోరాడిన డబ్బీరు నాగభూషణం పట్నాయక్, డొంకాడ భువన మోహన్ పట్నాయక్, మరియు ఇతర ప్రముఖ వైద్యులు, న్యాయ నిపుణులు, ఆచార్యులు, విద్యారంగ నిపుణులు, రెవెన్యూ అధికారులు తో పాటు, అదే జన్యు సంక్రమణ లో నేటి యువత కూడా తమదైన శైలిలో వారి వారి వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగాలలో రాణిస్తూ ముందుకు పోతుంది. ఈ సందర్భంగా మనం అందరం గమనించ వలసినది ఒకటే - మన సామాజిక వర్గ DNA చాలా గొప్పది. దానిని సంకుచిత ఆలోచనలతో, అభద్రతా భావాలతో, అణగ ద్రొక్కకుండా, సమాజ శ్రేయస్సు కోసం, సమాజ వర్గ శ్రేయస్సు కోసం ఉపయోగిద్దాం. భారత దేశం నలుమూలల ఉన్న మనం, మన ఉనికిని దేశానికే కాకుండా ప్రపంచానికి తెలియచేద్దాం.

మీ బంధువు

అనంత ప్రసాద్

## ముఖాముఖీ

# బృహత్తర ఖనిజ శాస్త్రవేత్త

**డా. రఘుపాత్రుని భీమారావు**



**వృత్తి**: మాజీ చీఫ్ సైంటిస్ట్, సిఎస్ఐఆర్ - ఐఎంఎంటీ (ప్రభుత్వ సంస్థ), భువనేశ్వర్.

**కీర్తికి దావా**: రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో 20 కి పైగా అవార్డులు, భారత ప్రభుత్వం నుండి 1999 జాతీయ ఖనిజ పురస్కారం. దేశవ్యాప్తంగా డజనుకు పైగా సత్కారములు, ఒడిషా మరియు త్రిపుర గవర్నర్ల నుంచి కలుపుకొని. వివిధ జర్నల్స్, బుక్స్ మరియు విభిన్న వేదికల లో నివేదించిన 300 పేపర్లకు పైగా రచయిత/సహ-రచయిత. ఐఈఐ ద్వారా తన పేరుమీద అవార్డు స్థాపన.

**శిష్టకరణంగా**: వివాహ పరిచయాలు మొదలుకొని, సమాజ అభివృద్ధికి విశిష్ట సేవ, తమ భార్యామణితో.

తన ప్రయాణంలో లేఖ ఖనిజాలలో ఒక వజ్రాన్ని కనుగొంది. ఆ వజ్రం మరెవరో కాదు, డాక్టర్ రఘుపత్రుని భీమా రావు. అతను మినరల్ ప్రాసెస్ ఇంజనీరింగ్ రంగంలో ప్రసిద్ధ శాస్త్రవేత్త. డాక్టర్ భీమా రావుతో లేఖ బృందం చేసిన సంభాషణ శిష్టకరణం సమాజం పట్ల నిబద్ధతతో అతని బహుముఖ వ్యక్తిత్వం చుట్టూ కదిలింది. సారాంశం:

డాక్టర్ భీమారావు శ్రీకాకుళం జిల్లా కుప్పిలి గ్రామంలో 1952లో స్వర్గీయ శ్రీ ఆర్.నారాయణమూర్తి, స్వర్గీయ ఆర్.లక్ష్మీ కాంతం దంపతులకు జన్మించారు. ప్రస్తుతం భువనేశ్వర్ లోని ఆర్యన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ డైరెక్టర్ గా, ఇండియన్ రేర్ అర్త్స్ లిమిటెడ్ (ఐఆర్ ఈఎల్) సలహాదారుగా పనిచేస్తున్నారు.

డాక్టర్ భీమారావు 2012లో సీఎస్ ఐఆర్ సంస్థ, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ నుంచి చీఫ్ సైంటిస్ట్ గా బాధ్యతలు నిర్వహించాడు. అతను పరిశోధకుడిగా తన వృత్తిపరమైన ప్రయాణాన్ని ప్రారంభించి, ఖనిజ రంగంలో పరిశోధనలతో పలు పేటెంట్లను పొందడం ద్వారా కీర్తి సంపాదించారు. ఈ ప్రయాణంలో ఆయన వివిధ కీలక పదవులు, ప్రతిష్టాత్మక అవార్డులతో కిరీటధారణ చేశారు. భువనేశ్వర్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) ద్వారా కెమికల్ ఇంజినీరింగ్ కేటగిరీలో తన పేరిట ఒక అవార్డును ఏర్పాటు చేసినందుకు మన సమాజం డాక్టర్ భీమారావుకు జయధ్వానాలు పలకాలి. ఒడిషా రాష్ట్రంలోని 17 వేల మంది ఇంజినీర్లలో ఒకరికి ఈ అవార్డు ఇవ్వబడుతుంది.

***పరిశోధకులు అవక ముందు మీ ప్రొఫైల్ ఏమిటి?***

నేను విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి రెండు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లు పూర్తి చేసిన తరువాత, ఐఐటీ ధన్ బాద్ (గతంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్) నుండి మినరల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ డిగ్రీ ని పొందాను. మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఒక స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన సెంట్రల్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ లో సైంటిస్ట్ గా నా కెరీర్ ప్రారంభమైంది.

***దేశానికి సేవ పరంగా మీ ప్రత్యేకతను చెప్పగలరా?***

నాకు క్రోమైట్ ఖనిజం పై ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ చేపట్టడానికి అవకాశం లభించింది, ఇది భద్రక్ వద్ద ఫెర్రో అలాయ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు టిస్కో (టిస్కా) లలో పారిశ్రామిక వేత్తలు ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి దారితీసింది. శక్తి ఆదా కొరకు పదార్థాలపొడి చేయండంలో సంకలితాలను ఉపయోగించడం, లేదా కమ్యునిషన్ ప్లాంట్ ల్లో విలువల విముక్తి పై నా పరిజ్ఞానం కొన్ని ఖనిజ పరిశ్రమలు విస్తృతంగా ఆమోదించాయి. వోల్కెమ్ గ్రూపు పరిశ్రమల, తామిన్ శివగంగా గ్రాఫైట్, కుద్రేముఖ్ ఐరన్ ఓర్ కంపెనీ కొన్ని లబ్ధిదారులుగా ఇక్కడ పేర్కొనవచ్చు. భారతదేశంలో అనేక సిమెంట్ ప్లాంట్ లు సిమెంట్ గ్రైండింగ్ లో సంకలితాలను ప్రవేశపెట్టి అత్యుత్తమ పదార్థాలపొడి చేసే ప్రక్రియను సాధించాయి. స్వీడన్ ప్రభుత్వం నన్ను ఒక నిపుణుడిగా ఆహ్వానించి, తమ పరిశ్రమల కోసం అదే విధానాన్ని అవలంబించారు.

లోహబాక్సైట్ మరియు రిఫ్రాక్టరీ బాక్సైట్ పై నా ప్రాథమిక మరియు అనువర్తిత పరిశోధన నాల్కో, ఆదిత్య, ఆశాపుర, వేదాంత, దాల్మియా వంటి ప్రముఖ పరిశ్రమల ద్వారా స్వీకరించబడింది. ఇదే టెక్నాలజీ కొంత విలువ జోడింపుతో టాటా స్టీల్, ఉషామార్టిన్, వీఎస్ డెమ్పో, హాయ్ గ్రేడ్ పెల్లెట్స్ మొదలైన వాటిని నెలకొల్పడానికి దారితీసింది. ఈ రచనలకు నాకు ఎక్స్ లెన్స్ ఇన్ మినరల్ బెనఫిషియేషన్ అవార్డు, మరియు ఒడిషాకు నా R & D సహకారంకు గోవిందా గుప్తా స్మారక కవచం ప్రదానం చేయబడింది. ఖనిజ లబ్ధి రంగంలో నేషనల్ మినరల్ అవార్డు (భారత ప్రభుత్వం గనుల మంత్రిత్వ శాఖ వారి స్కీం కింద ఏర్పాటు చేయబడినది) నేను పొందిన అవార్డులలో ప్రతిష్టాత్మకమైనది.

***విద్యారంగంలో మీ సేవ గురుంచి చెబుతారా?***

మినరల్ ప్రాసెస్ ఇంజినీరింగ్ మరియు మెటీరియల్ సైన్స్ రంగంలో భారతదేశానికి కొంతమంది పిహెచ్ డి మరియు ఎమ్ టెక్ విద్యార్థులకు ఇచ్చిన గౌరవం నాకు ఉంది. మన సంఘానికి చెందిన నా విద్యార్థుల్లో కొంతమంది తమ అత్యుత్తమ పేపర్లకు బంగారు పతకాలు పొందారు. నా విద్యార్థులంతా మంచి స్థానాలలో స్థిరపడ్డారు.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా, కోల్ కతా నన్ను ప్రముఖ ఇంజినీర్ గా. ఐఈఐ విజయవాడ, భువనేశ్వర్ జ్యేష్ట ఇంజనీర్ గా, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ప్రముఖ శాస్త్రవేత్తగా సత్కరించారు. భువనేశ్వర్, విశాఖపట్నం శిష్టకరణ సంఘాలు ఉత్తమ విద్యావేత్తగా సత్కరించాయి. ఇటీవల భారతీయ విద్యాభవన్ లో స్నాతకోత్సవం సందర్భంగా ఒడిశా రాష్ట్రానికి చేసిన సేవలకు గాను ఒడిశా గవర్నర్ గారి చేతుల మీదుగా సత్కారం జరిగింది.

***మన శిష్టకరణాల పట్ల మీ నిబద్ధత గురుంచి చెప్పండి.***

నాకు, నా భార్యకు మన సమాజ సేవకు అంకిత భావం ఉంది. మొదట్నుంచి భువనేశ్వర్ సంఘంతో ఉన్నాం. మేము శిష్టకరణం మాట్రిమోనీ డైరీ వాట్సాప్ గ్రూప్ [917978663501] అడ్మిన్లము. 2019 లో శిష్టకరణం వివాహ పరిచయ పత్రికను ప్రచురించి భారతదేశం అంతటా ప్రసరణ చేసాము. అన్ని రంగాల్లో శిష్టకరణ సమాజాభివృద్ధికి మా బేషరతు సేవను కొనసాగించాలన్నదే మా కోరిక.

***మన సంఘానికి మీ సందేశం***

మన సమాజయువత ఏ విధమైన అమరికలో ఇతర కులాలకు మళ్లకూడదు. మొత్తంగా తల్లిదండ్రుల, సమాజ ప్రతిష్ఠను కాపాడాలి.

**డా భీమా రావు దేశానికీ మరిన్ని సేవలందిస్తూ, అన్ని ప్రయత్నాల్లో విజయం సాధించాలని లేఖ ఆశిస్తోంది.**

# బహిరంగ వేదిక

## కోవిడ్ టీకా - తరచుగా అడిగే ప్రశ్నలు, వాస్తవాలు & అపోహలు

**కరోనా వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభమైంది, కానీ కొన్ని సందేహాలు..భయాలు ఇంకా ఉన్నాయి. కోవిడ్ వాక్సిన్- తరచుగా అడిగే ప్రశ్నలు (F A Q's) మరియు వాస్తవాలు & అపోహలు (Facts &Myths).**

1) సిఫార్సు చేసిన మోతాదు మరియు షెడ్యూల్ ఏమిటి?

- ఉపయోగించిన వ్యాక్సిన్‌ను బట్టి రెండు మోతాదులు 21 రోజులు లేదా 28 రోజులు ఇవ్వబడతాయి.

2). నేను ఒక మోతాదు మాత్రమే తీసుకుంటే?

- ఒక మోతాదు మీకు 60-80% పాక్షిక రక్షణను మాత్రమే ఇస్తుంది మరియు ఎక్కువ కాలం ఉండదు. పూర్తి రక్షణ కోసం మీరు సిఫార్సు చేసిన వ్యవధిలో రెండు మోతాదులను తీసుకోవాలి.

3) నేను రెండవ మోతాదు తీసుకోవడం మరచిపోతే? నేను మళ్ళీ మొదటిదాన్ని తీసుకోవాలా?

- రెండవ మోతాదును తొందరగా తీసుకోండి. మొదటి మోతాదును పునరావృతం చేయవలసిన అవసరం లేదు.

4) రెండు మోతాదులు ఒకేలా ఉన్నాయా?

- చాలా వ్యాక్సిన్లలో ఇది రెండుసార్లు ఇచ్చిన మోతాదు. అయినప్పటికీ, స్పుత్నిక్- V వ్యాక్సిన్ రెండు మోతాదులను వేర్వేరు వెక్టర్ వైరస్లుగా కలిగి ఉంది.

5) కోవిడ్‌కు చికిత్సగా ప్లాస్మాను పొందిన వ్యక్తికి దీన్ని నిర్వహించవచ్చా?

- దాత ప్లాస్మాలో యాంటీ కోవిడ్ -19 ప్రతిరోధకాలు ఉన్నాయి మరియు టీకాకు రోగనిరోధక ప్రతిస్పందనను అణచివేయవచ్చు. ఇదిలావుంటే, కోవిడ్ -19 నుండి కోలుకున్న వారికి ప్రారంభ దశల్లో టీకా అవసరం లేకపోవచ్చు.

6) వ్యాక్సిన్ల ఎంపికను ఇస్తే, నేను ఏది తీసుకోవాలి?

- స్థానిక ప్రతిచర్యలు భిన్నంగా ఉన్నప్పటికీ అన్ని టీకాలు సమాన సామర్థ్యాన్ని అందిస్తున్నాయి. అందుబాటులో ఉన్నదాన్ని తీసుకోండి. కనీసం మీకు ఇతరులకన్నా ముందుగానే వ్యాక్సిన్ ఇస్తున్నట్లు సానుకూలంగా ఆలోచించండి. భారతీయ తయారీ వ్యాక్సిన్లు మన జనాభాకు మరింత అనుకూలంగా ఉంటాయి ఎందుకంటే అవి చౌకగా ఉంటాయి మరియు 2-8 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచవచ్చు. MRNA టీకాలకు -70 (ఫైజర్) మరియు -20 (మోడెర్నా) యొక్క నిల్వ టెంప్ అవసరం, ఇది వేసవి నెలల్లో నిర్వహించడం కష్టం.

7) వ్యాక్సిన్ తీసుకున్న ఎన్ని రోజుల తరువాత, నేను రక్షణను అభివృద్ధి చేస్తాను?

- రెండవ మోతాదు తర్వాత 10 రోజుల తర్వాత ఉత్తమ రక్షణ ప్రారంభమవుతుంది. సమర్థత అన్ని తీవ్రతకు వ్యతిరేకంగా 70-90% మరియు ఆసుపత్రిలో 100% వ్యతిరేకంగా ఉంటుంది. ఆసుపత్రిలో చేరడం మరియు మరణాలను నివారించడం తక్షణ లక్ష్యం.

8) టీకా ఎంతకాలం రోగనిరోధక శక్తిని అందిస్తుంది?

- ఇది కొత్త వైరస్, కొత్త టెక్నాలజీ టీకా, కాబట్టి ఇంకా తెలియదు. ఈ టీకాలు వేసిన జనాభా మరియు వాటి ప్రతిరోధకాలను కొన్ని సంవత్సరాల తరువాత, మనకు అర్థం అవుతాయి. బూస్టర్ల అవసరం మరియు అవి ఎప్పుడు అవసరమవుతాయి, ఈ ఫాలో అప్‌లు మరియు గణిత మోడలింగ్ తర్వాత నిర్ణయించబడతాయి.

9) రోగనిరోధక శక్తి లేని వ్యక్తులకు ఇవ్వవచ్చా?

- MRNA వ్యాక్సిన్ మరియు క్రియారహితం చేసిన వ్యాక్సిన్లు సురక్షితం. AZ మరియు స్పుత్నిక్-వి అడెనోవైరస్ వెక్టర్ టీకాలు కూడా సురక్షితమైనవి ఎందుకంటే అవి వైరల్ వెక్టర్ వ్యాక్సిన్లను ప్రతిరూపించవు. లైవ్ టీకాలు మరియు వైరల్ వెక్టర్ వ్యాక్సిన్లను ప్రతిరూపించడం మానుకోవాలి.

10) అందులో పంది లేదా కోతి ఉత్పత్తులు ఉన్నాయని విన్నాను? నేను స్వచ్ఛమైన శాఖాహారిని.

- ఈ రోజుల్లో తయారుచేసిన కొత్త టీకాలు అటువంటి ఉత్పత్తులను కలిగి లేవు.

11) టీకా నుండి mRNA మానవ జన్యువులో కలిసిపోతుంది మరియు మన జన్యు నిర్మాణాన్ని మారుస్తుంది. అది నిజమా?

- mRNA వ్యాక్సిన్ యాంటీబాడీ ఉత్పత్తిని ప్రేరేపించే స్పైక్ ప్రోటీన్‌ను ఉత్పత్తి చేయడానికి కణానికి సందేశాన్ని అందిస్తుంది. ఇది ఏమి చేయాలో నిర్దేశించిన దాన్ని చేస్తుంది. ఇప్పటి వరకు ఎటువంటి ప్రతికూల సంఘటనలు నివేదించబడలేదు.

12) ఆల్కహాల్ మరియు కోవిడ్ వ్యాక్సిన్ యొక్క పరస్పర చర్య ఏమిటి?

- అధికంగా ఆల్కహాల్ టీకాలకు రోగనిరోధక ప్రతిస్పందనలను తగ్గిస్తుంది.

13) త్వరలో వైరస్ పరివర్తన చెందుతుంది మరియు మాకు మరొక టీకా అవసరం. మనం వేచి ఉండకూడదా?

- ఇప్పటివరకు వైరస్ ఫ్లూ వైరస్ లాగా పరివర్తన చెందే ధోరణిని చూపించలేదు. అంతేకాకుండా, అభివృద్ధి చేయబడుతున్న వ్యాక్సిన్లు దీనిని పరిగణనలోకి తీసుకున్నాయి మరియు ఇంకా పని చేయాలి.

14) కోవిన్ అంటే ఏమిటి?

- ఇది ప్రపంచంలో మొదటి, డిజిటల్, ఎండ్ టు ఎండ్, టీకా పంపిణీ మరియు నిర్వహణ వ్యవస్థ. ఇందులో లబ్ధిదారుల నమోదు, ప్రామాణీకరణ, పత్ర ధృవీకరణ, సెషన్ కేటాయింపు, AEFI రిపోర్టింగ్ మరియు సర్టిఫికేట్ ఉత్పత్తి ఉన్నాయి. టీకా అందుబాటులోకి వచ్చిన తర్వాత, అది లబ్ధిదారునికి తెలియజేసే SMS ను రూపొందిస్తుంది. టీకా కేంద్రాన్ని ఐదుగురు వ్యక్తులు నిర్వహిస్తారు మరియు రోజుకు గరిష్ఠంగా 100 టీకాలు ఇస్తారు. టీకా గ్రహీత టీకా అనంతర టీకా నుండి బయలుదేరే ముందు 30 నిమిషాలు వేచి ఉండాలి.

15) సమీప భవిష్యత్తులో ఉపయోగం కోసం అందుబాటులో ఉండే వివిధ రకాల కరోనా వ్యాక్సిన్లు ఏమిటి?

- సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఆక్స్‌ఫర్డ్ ఆస్ట్రాజెనెకా) చేత కోవిషీల్డ్ అనేది ప్రతిరూపం లేని వైరల్ వెక్టర్ టీకా. వైరల్ యాంటిజెన్లను మన రోగనిరోధక కణాలకు తీసుకువెళ్ళే డెలివరీ వ్యవస్థలుగా పనిచేయడానికి ఇవి సవరించబడిన వైరస్లు. చింపాంజీ అడెనోవైరస్ అనేది SII వ్యాక్సిన్‌లోని కరోనా వైరస్ యాంటిజెన్‌ను మరియు స్పుత్నిక్ V లోని హ్యూమన్ అడెనోవైరస్లను పంపిణీ చేయడానికి ఉపయోగించే వెక్టర్ (రష్యన్ టీకా, భారతదేశంలో డాక్టర్ రెడ్డి ల్యాబ్ చేత తయారు చేయబడింది).

కోవాక్సిన్, భారత్ బయోటెక్ ఇండియా లిమిటెడ్ మొత్తం సెల్ క్రియారహితం చేసిన టీకా. పీడియాట్రిక్ ఇమ్యునైజేషన్‌లో ప్రస్తుతం వాడుతున్న టీకాలు చాలావరకు ఈ టెక్నాలజీ ద్వారా తయారవుతాయి. ఇవి చంపబడిన వైరస్లు కాబట్టి, అవి రోగనిరోధక శక్తిని ఉత్పత్తి చేస్తాయి, కానీ వ్యాధికి కారణం కాదు.

USA నుండి వచ్చిన ఫైజర్ మరియు మోడెర్నా టీకాలు, మెసెంజర్ RNA అణువులను కలిగి ఉంటాయి. కరోనా వైరస్ యొక్క స్పైక్ ప్రోటీన్ తయారీకి మానవ కణాన్ని ప్రేరేపించే కోడ్ సందేశాన్ని తీసుకువెళ్లండి. ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడానికి ఈ ప్రోటీన్లను మన రోగనిరోధక వ్యవస్థ గుర్తించింది.

ఇతర భారతీయ కంపెనీలైన బయోలాజికల్ ఇ, కాడిలా హెల్త్‌కేర్ మరియు జెనోవా కూడా వ్యాక్సిన్ అభివృద్ధి దశలో ఉన్నాయి.

16) నేను టీకాలు వేసిన తర్వాత మాస్క్ లేకుండా తిరుగుతాను?

- లేదు, ప్రస్తుతానికి కాదు. జనాభాలో ఎక్కువ మందికి వ్యాధి వచ్చినప్పుడు లేదా వ్యాక్సిన్ వచ్చినప్పుడు మాత్రమే ఒకరు అలా చేయవచ్చు. అంటే జనాభా మంద రోగనిరోధక శక్తిని అభివృద్ధి చేసింది.

17) సమీప భవిష్యత్తులో కొత్త మరియు మంచి కోవిడ్ టీకాలు ఆశిస్తున్నారా?

- జనవరి-21 నాటికి వివిధ దశల్లో 250 కి పైగా వ్యాక్సిన్లు విచారణలో ఉన్నాయి. కొత్త డెలివరీ పద్ధతులను అభివృద్ధి చేయడానికి చాలా పరిశోధనలు జరుగుతున్నాయి. నాసికా స్ప్రే వ్యాక్సిన్ బహుశా చాలా ఆశాజనకంగా ఉంటుంది. బహుళ మోతాదు నాసికా స్ప్రే డెలివరీ పరికరం చాలా సౌకర్యవంతంగా మరియు పొదుపుగా ఉంటుంది. ఇది స్థానిక IgA ప్రతిరోధకాలను ఉత్పత్తి చేస్తుంది మరియు ప్రవేశంలోనే వైరస్ను బ్లాక్ చేస్తుంది. ఇది నాసికా వలసరాజ్యాన్ని తగ్గిస్తుంది మరియు తద్వారా వ్యాధి వ్యాప్తిని కూడా నివారిస్తుంది. దురదృష్టవశాత్తు, ఇది ప్రత్యక్ష వ్యాక్సిన్ కాబట్టి, దీనికి గరిష్ట మరియు అత్యంత కఠినమైన పరీక్షలు అవసరం మరియు అందువల్ల మార్కెట్‌ను తాకడానికి ఎక్కువ సమయం పడుతుంది.

కోవిడ్ -19 ఇప్పటికీ ఒక కొత్త వ్యాధి మరియు మనము ఇంకా నేర్చుకుంటున్నాము.. కోవిడ్ వ్యాక్సిన్ షాట్ తీసుకునే ముందు దయచేసి వాస్తవాలను తిరిగి తనిఖీ చేయండి.

ఏ టీకా 100% రక్షణ ఇవ్వదు. అలాగే, టీకాలు వేసిన వ్యక్తి వ్యాధిని అభివృద్ధి చేయకపోవచ్చు కాని దానిని ఇతరులకు వ్యాపింపజేయవచ్చు. దయచేసి మాస్క్ ధరించడం కొనసాగించండి, శారీరక దూరాన్ని పాటించండి. మరియు సబ్బు,సానిటైజర్ ల తో తరచు గా చేతులను శుభ్రపరచండి. సురక్షితంగా ఉండండి.

- సంకలనం: J.V.చంద్ర బాబు, సోలెన్ ఫార్మా, హైదరాబాద్

# బహిరంగ వేదిక

## శ్రీశైలం

గంగా నదిలో రెండు వేల సార్లు మునిగినా, లేదా కాశీ క్షేత్రంలో లక్షలాది సంవత్సరాలు నివసిస్తే లభించేంత పుణ్యం.. శ్రీశైలం క్షేత్రాన్ని దర్శిస్తే లభిస్తుందని ధార్మికుల విశ్వాసం. శ్రీభ్రమరాంబ మల్లిఖార్జునులు కొలువైన ఈ పుణ్యక్షేత్రం కర్నూలు జిల్లాలో ఉంది. భువిపై వెలసిన కైలాశంగా పేరొందిన శ్రీశైలం.. దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటి.



Picture Courtesy: VikramVS1208 - Own work, CC BY-SA 4.0, https://commons.wikimedia.org/w/index.php?curid=94418667

శ్రీశైల దేవస్థానమునకు రక్షణ కొరకు కొందరు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు.

ఆదిశక్తి కొలువుదీరిన 18 శక్తి పీఠాల్లో భ్రమరాంబ వెలసిన ప్రాంతంగానూ శ్రీశైలానికి ప్రత్యేక స్థానం ఉంది. అందుకే, శ్రీశైలం 'భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి' క్షేత్రంగా పేరొందింది. క్రీస్తుపూర్వం 3వ శతాబ్దం నుంచి ఈ క్షేత్రానికి ప్రాముఖ్యత ఉంది. శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది.

శ్రీశైలంలో దేవాలయాలలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం ప్రసిద్ధి చెందినది. దీనిలో శివ పార్వతుల విగ్రహాలు వుంటాయి. ఇక్కడ మల్లికార్జున స్వామిని శివుడుగా, మాత పార్వతి దేవిని భ్రమరాంబగా పూజిస్తారు. శివ భగవానుడికి గల 12 జ్యోతిర్ లింగాలలో శ్రీశైలం ఒకటి కావున, హిందువులు ఈ దేవాలయానికి చాల ప్రాముఖ్యతనిచ్చి దర్శనం చేసుకొంటారు. ఇక్కడ కల మల్లెల తీర్థం అనే జలపాతాలలో స్నానాలు ఆచరిస్తారు. ఈ నీటిలో స్నానాలు ఆచరిస్తే పాపాలు పోతాయని మోక్షం వస్తుందని భావిస్తారు.

శ్రీశైలానికే సిరిగిరి, శ్రీగిరి, శ్రీపర్వతము, శ్రీశైలము మొదలైన నామాలున్నాయి. శ్రీ అనగా సంపద, శైలమంటే పర్వతం కనుక శ్రీశైలమంటే సంపద్వంతమైన పర్వతమని అర్థం. దీనికి శ్రీశైలానం అనే పేరుతో వ్యవహారం వుండడమూ వుంది. ఓం నమః శివాయ..ఓం శ్రీ మాత్రే నమః.

- సేకరణ: జే. వీ. చంద్ర బాబు


## మాత బమలేశ్వరి మందిరం

డొంగర్ గఢ్ భారతదేశంలోని ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో రాజ్ నంద్ గావ్ జిల్లాలో ఒక నగరం మరియు పురపాలక సంఘం. ప్రసిద్ధ మా బామ్లేశ్వరి ఆలయం వెలసిన స్థలం. రాజ్ నంద్ గావ్ జిల్లాలో ఒక ప్రముఖ యాత్రా స్థలమైన డోంగర్ గర్ ఈ రెండు పదాల నుండి గ్రహించబడింది: డోంగర్ అంటే 'పర్వతాలు' మరియు ఘర్ అంటే 'కోట' అని అర్థం.





1,600 అడుగుల (490 మీ) ఎత్తైన కొండపై ఉన్న మా బమలేశ్వరీ దేవి ఆలయం ఒక ప్రసిద్ధ ప్రదేశం. ఇది చాలా ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగినది మరియు అనేక పురాణగాథలు కూడా ఈ పుణ్యక్షేత్రంతో ముడిపడి ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న మరో ప్రముఖ పుణ్యక్షేత్రం ఛోటీ బమలేశ్వరీ ఆలయం. నవరాత్రుల్లో భక్తులు ఈ ఆలయాలకు తరలి వస్తారు. ఇక్కడ శివ్ జీ ఆలయం మరియు స్వామి హనుమాన్ కు అంకితం చేయబడిన దేవాలయాలు కూడా ఉన్నాయి. రోప్ వే ఒక అదనపు ఆకర్షణ - ఇది ఛత్తీస్ గఢ్ లో ఏకైక ప్యాసింజర్ రోప్ వే.



- సేకరణ: లుంబూరు శ్రీనివాస,
భిలాయి, ఛత్తీస్ గఢ్

# ఆలంబన క్షేత్రం

## మన సమాజంలో దాతృత్వపు కార్యక్రమాలు

నూతన సంవత్సరం, భోగి, సంక్రాతి పండుగల జనవరి నెలలో పలు చోట్ల వివిధ శిష్టకరణ సంఘాలు దాతృత్వపు కార్యక్రమాలు నిర్వహించారు.



సంక్రాంతి సందర్భంగా **నరసన్నపేట శిష్టకరణం సంఘం** నిత్యావసర సరుకులు, వస్త్ర పంపిణీ చేసారు.



**విజయనగరం జిల్లా శిష్ట కరణ ఉద్యోగుల సఘం** గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న సంక్రాంతి కానుక కార్యక్రమం ఈ సంవత్సరం కూడా, అధ్యక్షులు బాల భాస్కరరావు గారు, ప్రధాన కార్యదర్శి ధూళికేశ్వరరావు గారు, కార్యవర్గ సభ్యులు మరియు శ్రీ గౌరీశ్వర రావు గారు, తిరుపతి రావు గార్ల ఆధ్వర్యంలో జరిగింది.




అలాగే, ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా చేస్తున్న **గరివిడి శిష్ట కరణ సంఘం** వారు, అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వర రావు గారు, సంఘ సభ్యుల సహకారంతో ఎం.పి. తిరుపతిరావు గారి సమక్షాన, మనకులం వారికి ఆడపడుచులందరుకు చీరలు పంపిణీ చేయడం జరిగినది.



మన శిష్టకరణం నాయకులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు అయిన **శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు** గారి పరివారం ఆధ్వర్యంలో వారి స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని **మదనాపురం** గ్రామంలో 300 మందికి పైగా పేదలకు నూతన వస్త్రాలు, చీరెలు, దుప్పట్లను ఉచితంగా పంపిణీచేశారు. అందరికీ పండగసందర్భంగా స్వీట్ పేకెట్లను పంచిపెట్టారు.



**గజపతినగరంలో శిష్టకరణ సంఘం**, గొట్టుపల్లి శారద (కార్పొరేషన్ డైరెక్టర్), జగన్నాధ రావు దంపతుల సన్మాన సభలో, 50 కుటుంబాలకు దుప్పట్లను పంపిణి చేసారు. కార్యక్రమంలో ఎన్ సీబీసీ సభ్యులు ఆచారి, సంఘ మాజీ అధ్యక్షుడు జగన్మోహనరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు సుధాకర్ పట్నాయిక్, జిల్లా కార్యదర్శి సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు

ఇక పోతే, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని "**శిష్టకరణం యువత** సంక్రాంతి కానుక" అనే పేరుతో విశాఖపట్నంలో ఇరవై ఒక్క పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939


## శిష్టకరణం విద్యార్థుల కోసం ఉపకార వేతనాలు





శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్
& శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ వురిటి వెంకట రమణ
& శ్రీమతి వురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

## సాయి కిరణ్ కుటుంబానికి సమాజ సహాయం

21-12-2020 తేదీన నెల్లిమర్ల వద్ద లారీ ఢీ కొన్న సాయి కిరణ్ కు మన కుల బంధువులు, ఆ గ్రామస్తులు చాలాసహాయ సహకారం లు అందించి వాళ్ల కుటుంబాన్నిఆదుకున్నారు.

మన కుల బంధువులద్వార వ చ్చిన పైకము 2.20. లక్షలు. ఆ గ్రామస్టులు ఇచ్చిన పైకం 7.30 లక్షలు. ముత్తము 9.50 లక్షలు. వాటిని పోస్టల్ లో మాన పురం గీత పేరిట డిపాజిట్ చేయడమైనది.



# సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్

## ఛత్తీస్ గఢ్ శిష్టకరణాల చిత్ర సంకలనం





శిష్టకరణం కుటుంబాలు ఇటీవలి కలిసిన దృశ్యం







శ్రీమతి ఆర్. సత్యవతి, భర్త దివంగత ఆర్.ధర్మారావు ఎస్.ఇ.ఆర్.ఎల్.వై. బి.ఎం.వై. చరోడ. ఈమె 01/05/1945 న టెక్కలిలో జన్మించారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, ఎనిమిది మంది మనమరాళ్ళు మరియు ఒక మునిమనుమరాలు ఉన్నారు. అందరూ చరోడా లో స్థిరపడ్డారు.

శ్రీమతి. ఎం. వెంకట్ రమణమ్మ, భర్త దివంగత ఎమ్.ఆర్.పట్నాయక్, విశ్రాంత ఎస్.ఇ.రైల్వే భిలాయి. ఆమె 5 ఆగస్టు 1941 న వినాశాఖపట్నంలో జన్మించారు. ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నలుగురు మనమరాళ్ళు, ఒక మనవడు మరియు ఒక మునిమనవమరాలు కూడా ఉన్నారు.











చరోడా యూనిట్ యొక్క పిక్నిక్




భిలాయ్-దుర్గ్ సర్కిల్ వారి ఒక ఈవెంట్

- సేకరణ: మహేశ్వర్ నాగుమంత్రి

# సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్



## సాయి భగవాన్ పేరుతో గ్రామసేవ

మంత్రి హరనాథ్ పట్నాయక్. మరియు అతని అన్న మంత్రి సుభాష్ శేఖర్ వారి కుటుంబ సభ్యులందరితో కలిసి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా పేరుమీద వారి ఇంటి సాయి నివాస్ లో వారపు మరియు రోజువారీ భజనలు నిర్వహిస్తారు.

అలాగే పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు, ఆహార, ఉచిత వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు వంటివి ఇతర భగవాన్ సత్య సాయిబాబా భక్తులతో పాటు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ స్వర్గీయ మంత్రి సుందరరావు గారి కుమారులు శ్రీ మంత్రి హరనాథ్ పట్నాయక్, మంత్రి సుభాష్ శేఖర్ & వారి తమ్ముడు సాయి రామ్ ఆధ్వర్యంలో జరుగుతాయి.

సిస్టాకరణ లేఖ ద్వారా ఖరగ్ పూర్ నుంచి మన ఐక్యవేదికకు ఇటువంటి కార్యకలాపాలను నివేదించడం నాకు సంతోషంగా ఉంది.

సాయి నివాస్ లో 2021 జనవరి 26న జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆ ప్రాంతంలో సేవచేశాం. అక్కడ నుండి సాయి ప్రభువు సందేశం తో జక్ పూర్ గ్రామం వద్ద సాయి నివాష్ భక్తుల సంక్షేమం కోసం మాతా లోటస్ పాదాల వద్ద పూజ కోసం మానస మాత ఆలయానికి బయలుదేరాము. తదుపరి అక్కడ పరిసర ప్రాంతాలు ఈ సంవత్సరం 1వ గ్రామసేవ (గ్రామసేవ అంటే రామ సేవ) కార్యక్రమం సాయి ప్రభువు అనుగ్రహం తో నిర్వహించాహము.

- ఎం బీ గంగాధర్ ఖరగ్ పూర్












# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## ఓబీసీ సభలో పొలుమహంతి ఉమామహేశ్వర్ రావుగారికి ఘన సన్మానం

అభివృద్ధి ఫలాలను అందించడం కోసం 56 బీసీ కులాలకు ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసిన నేటి ఏ. పి. ప్రభుత్వ చిత్తశుద్ధి హర్షణీయం అని జాతీయ బీసీ కమీషన్ సభ్యులు *తల్లోజి ఆచారి* అన్నారు. శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొలుమహంతి ఉమామహేశ్వరరావు షష్టి పూర్తి సందర్భంగా ఆదివారం స్థానిక సన్ రైజ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి మంచి కార్యక్రమాల కారణంగా ఏ ప్రభుత్వం అయినా బీసీలను గుర్తించినట్లు బావించవచ్చున్నారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో బీజేపీ బలహీన, బడుగు వర్గానికి పెద్దపీట వేసిందంటూ కేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ.. బీసీల సమస్యలను పక్కనపెట్టి బీసీ ల పై దాడులకు పాల్పడితే సహించేది లేదు. ఓబీసీ సాధనకోసం శిష్టకరణల కృషి అతి త్వరలో సాకారం అవుతుందని,అందుకు పూర్తి బాధ్యత తనదే అని హామీ వ్యక్తం చేశారు. ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యత ను తన సొంత పనిగా నిరంతరం అంకితభావంతో పనిచేసిన ఉమామహేశ్వరరావు ఉద్యోగ, స్వచ్ఛంద, సమాజ సేవల్లో అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. తొలుత వేదమంత్రాల మధ్య సన్మాన గ్రహీత ఉమామహేశ్వరావు దంపతులను వక్తలు ఘనంగా సత్కరించారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు వకులాభారణం కృష్ణ మోహన్, విశాఖపట్నం వైసీపీ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ బెహరా భాస్కరరావు, తెలంగాణ శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డబ్బీరు వెంకట కృష్ణ రావ్, ఏ.పి.బీసీ కమిషన్ డైరెక్టర్ పక్కి దివాకర్, ఏ.పి.శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్లు సదాశివుని కృష్ణ, కె.వి.రమణమూర్తి, ఓబీసీ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింహగిరి పట్నాయక్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బలివాడ మల్లేశ్వరరావు, డబ్బిరు వాసు లతో పాటు ఏ.పి.,తెలంగాణా రాష్ట్రాల తో పాటు కృష్ణా, గుంటూరు,గోదావరి, విశాఖ, విజయనగరం జిల్లాలోని శిష్టకరణ సంఘాల సభ్యులు, వాకర్స్ క్లబ్, బీసీ వెల్ఫేర్ సంఘం,ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో హాజరయ్యి ఉమామహేశ్వరరావు ను అభినందించారు.






## 'టోల్ ప్లాజా నుంచి మినహాయింపు ఇవ్వండి'

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కో కార్పొరేషన్‌కు 12 మంది డైరెక్టర్లు నియమించినందుకు శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

అయితే కార్పొరేషన్ డైరెక్టర్లు వివిధ ప్రాంతా లకు పర్యటించనున్నందున వారి వాహనాలకు టోల్‌ప్లాజాలో మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె.నివాస్‌కు వినతివత్రం అందించారు. మండల స్థాయి, మేజర్ పంచాయతీల్లో జరిగే సర్వసభ్య సమావేశాల్లో కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే అవకాశం కల్పించాలని కోరారు.



జీరో జియోట్యాగ్ వెసులుబాటు కల్పించాలి

(జయంన్యూస్, నరసన్నపేట)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కో కార్పరేషన్‌కు 12 మంది డైరెక్టర్లు నియమించినందుకు శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్

## కరణాల వీధి గ్రామస్తుల భూ పోరాటానికి నాయకుల అండ

కృష్ణపట్నం ఏపీఐఐసీ భూముల్లో ఏర్పడిన వివాదంలో కరణాల వీధి భూ పోరాటానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల నాయకులు అన్నారు. జనవరి 31, ఆదివారం సాయంత్రం కృష్ణపట్నం గ్రామంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద గ్రామస్తులతో బిజెపి నాయకులు సమావేశం జరిపారు. పోలీస్ కేసులపై చర్చించారు. జరిగిన విషయాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ భూముల్లో అనాదిగా సాగులో ఉన్నామని హద్దులు ఏర్పాటు చేసుకుంటే అధికారులు కేసులు పెట్టారని గ్రామస్తులు వాపోయారు. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని కేసులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలు భాజపా నాయకులకు తెలియజేశాయి. కరణాల వీధి గ్రామస్తులకు భారతీయ జనతా పార్టీ సంఘీభావం ఉందని నాయకులు అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేపట్టి అక్రమ కేసులు పై పోరాటం చేస్తామని కమలనాథులు హామీ ఇచ్చారు. రాష్ట్ర జిల్లాస్థాయి. భాజపా నాయకులు గ్రామానికి వచ్చి పర్యటన చేస్తారని నాయకులు పేర్కొన్నారు. అన్యాయంగా కేసులు పెట్టారని గ్రామస్తులు గోడు వెళ్లబోసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



# "శిష్టకరణం యువత ఆంధ్ర ప్రదేశ్" పేరుతో గ్రూప్ ఏర్పాటు

కరోనా లాక్డౌన్ సమయంలో ఫేస్బుక్ ద్వారా పరిచయమై ఆంధ్రప్రదేశ్ లోని చీరాల వాస్తవ్యులు, దుర్గాప్రసాద్ క్రియేట్ చేసిన వాట్సాప్ గ్రూప్ లో విశాఖపట్నం నుండి మానాపురం సురేష్ కుమార్, రంపచోడవరం నుండి వేణుం వీరబాబు, చిత్తూరు నుండి అవిలాల శ్రీధర్ నెల్లూరు నుండి ఏడుకొండలు, కాకినాడ నుండి సురేష్, నెల్లిమర్ల నుండి పట్నాయకుని మోహన్ ఇలా శిష్టకరణం కుటుంబీకులు ఫోన్ల ద్వారా ఒకరికి ఒకరు పరిచయం అయి, ఈ సమయంలో శిష్టకరణం సామాజిక వర్గంలో ఉన్న యువత ఆర్థికంగా వెనకబడి పోవడాన్ని, నిరుద్యోగంతో సతమత అవడాన్ని, వివాహం అవ్వక మానసిక బాధ తో ఉన్న యువతకు స్థైర్యంని ధైర్యాన్ని ఇవ్వడానికి ఒక సంఘం కావాలని, "శిష్టకరణం యువత ఆంధ్ర ప్రదేశ్" పేరుతో గ్రూప్ ఏర్పాటయింది.

వీరు అందరిని పాయకరావుపేట కి చెందిన శేఖర్ మంత్రి మోహన్ పట్నాయక్ తన సందేశాల ద్వారా చైతన్యం కలిగించారు ఈ భావజాలానికి స్ఫూర్తి పొందిన మానాపురం సురేష్ కుమార్ చైతన్యవంతులై, శిష్టకరణం కుటుంబాలలో ఉన్న అందరి వివరాలను సేకరించడానికి గూగుల్ ఫారం ఏర్పరిచారు ('సమాజ వార్తవాహిని' పేజీ చూడండి).

దీంతోపాటు కొన్ని కార్యక్రమాలు చేస్తూ ప్రజల లోకి వెళ్లడం కోసం "శిష్టకరణం యువత అభ్యుదయ భావాలతో" ఒక క్యాలెండర్ ప్రచురణ, "శిష్టకరణం యువత సంక్రాంతి కానుక" అనే పేరుతో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది.

రానున్న రోజుల్లో లో మన కులంలో బిజినెస్ చేస్తున్న పెద్దల చొరవతో ఆయా కంపెనీల్లో యువతకు ఉద్యోగం, మనం వారు నిర్వహిస్తున్న ట్రస్టు ద్వారా ఆర్థికంగా చేయూత అందించడం, రాజకీయంగా సామాజికంగా బలమైన శక్తిగా మన శిష్టకరణం కులం ఎదగడానికి మన జనాభా పూర్తిగా ఉన్నది ఉన్నట్టుగా మూడు నుంచి నాలుగు లక్షలుగా చూపించడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని.. ఈ ప్రయత్నంలో సంఘాలకతీతంగా అందరినీ కలుపుకు పోతామని, యువత సభ్యులు, మానాపురం సురేష్ కుమార్, వేణుం వీరబాబు, పట్నాయకుని మోహన్, డబ్బీరు శివ కిషోర్, కుప్పిలి దుర్గాప్రసాద్, బాసూరి శ్రీనివాసరావు తెలియజేశారు.

# పలు చోట్ల క్యాలెండర్ల ఆవిష్కరణ



బొబ్బిలి మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గ్రామ పెద్దగా పట్నాయకుని నారాయణరావు మండలం వైస్ ప్రసిడెంట్ శ్రీనివాస్ పట్నాయక్, **తెలుగు భారతి సంస్థ** అధ్యక్షులు పక్కి రవి శేఖర సత్యన్నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మన శిష్టకరణాలుకు బీసీ ఢి ఉందిగానీ ఓబీసీ సాధించేవరకు కృషి చేద్దామని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర శిష్ట కరణం సంఘం అధ్యక్షులు పోలోమహంతి ఉమామహేశ్వర రావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు ముందుగా తెలియజేశారు. అనంతరం ఓబీసీ కోసం నినాదాలు చేయడం జరిగింది.



మరొక చోట రాష్ట్ర శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ పక్కి రామకృష్ణ గారు, **బొబ్బిలి ప్రాంత శిష్టకరణం సంఘం** అధ్యక్షుడు వంతరం శ్రీరామ్మూర్తి ఇంట్లో శిష్ట్టరణం సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బీసీ సాధించుకున్న మనం అందరి సమిష్టి కృషి తో మరల ఓబీసీ సాధించుకోవాలని కోరారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించే విధంగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు సహకారంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో పెట్టి ఓబీసీ సాధించుకుంటామని తెలిపారు. సంఘంలో అక్కడ అక్కడ ఉన్న కొద్దిపాటి విభేదాలను పక్కన పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు పోలాకి అప్పారావు, సంఘం ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ పట్నాయక్, పక్కిరమేష్, బగ్గాం సాంబశివరావు, పి రమణ రావు తదితరులు పాల్గొన్నారు.



అల్లిపురం శిష్టకరణాల కల్యాణ మండపంలో **ఏపీ శిష్టకరణం అసోసియేషన్** వారు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఎస్ఎన్కే మహంతిమాట్లాడుతూ విశాఖకు శిష్టకరణాల కార్పొరేషన్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్ల పదవులను ఇచ్చి గుర్తించారన్నారు. ఆర్టిస్ట్ నరేష్ పట్నాయక్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గజపతిరావు, బి.హరనాథ్, నర్సింహమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



గాజువాక శ్రీ శ్రీ శ్రీ **సంకట యోచన గణపతి దేవాలయంలో** స్వామివారి నూతన సంవత్సర క్యాలండర్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆలయ ధర్మకర్తలు ఐ ఎన్ టియు సి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర వైస్సార్సీపీ నాయకులు, మన శిష్టకరణ ప్రముఖులు మంత్రి రాజశేఖర్ హాజరయ్యారు.అలాగే ఆలయ ట్రస్టీ కతా బాలకృష్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు నీరుకొండ రామచంద్రరావు, పి వి రమణ, రమణారెడ్డి పాల్గొన్నారు.



**శిష్టకరణం యువత** అభ్యుదయ భావాలతో ఒక క్యాలెండర్ ను ప్రచురించి, బీసీ కమిషన్ మెంబర్స్ కార్పొరేషన్ డైరెక్టర్లను, రాజకీయంగా బలంగా ఎదిగిన నాయకులను, అందరినీ ఒకే వేదిక మీదకు తెప్పించి, ఈ క్యాలెండర్ ఆవిష్కరింపజేశారు. సీతంపేట నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఒక ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో, బి.సి. కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో శిష్టకరణాలు ఆర్థికంగా, సామాజిక రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని కాంక్షించారు. శిష్టకరణ కార్పొరేషన్ సభ్యులు సదాశివుని కృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రంలో సుమారు &.5లక్షల కుటుంబాలు శిష్టకరణాలు ఉండగా ప్రభుత్వ గణనలో కేవలం 40వేలు ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. వైకాపా విశాఖ పార్లమెంటరీ వర్కింగ్ (ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు, శిష్టకరణ యువత అధ్యక్షులు మానాపురం సురేష్‌కుమార్ పట్నాయక్, కార్యదర్శి బలివాడ హరిబాబు పట్నాయక్, బలివాడ అప్పలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట –ఆంధ్ర ప్రదేశ్



## కంచరపాలెం రిపబ్లిక్ డే వేడుకలు

26-1-2021 ఉదయం 9 గం.కు విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం వారి ఆధ్వర్యంలో శ్రీ రమణయ్యగారి ఇంటి ఆవరణలో జాతీయ జండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ బలివాడ అప్పలనరసయ్యగారు, సెక్రటరి శ్రీ బలివాడ హరిబాబుగారు, సలహా కమిటీ చైర్మన్ శ్రీ బాబురావు గారు రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ శ్రీ బి ఆర్ ఎమ్ పాత్రో గారు, మూర్తిపట్నాయక్ గారు, శ్రీ బాసూరు శ్రీనివాస్ గారు, శ్రీ రమణయ్యగారు, శ్రీమతి రమామణిగారు పక్కి సురేస్ గారు, సత్యారావు గారు, డొంకాడ సూర్యకుమార్ సేన్ గారు కూరాడ పావని గారు, జి ప్రసాద్ గారు, పి శివాజి పట్నాయక్ గారు, ch త్రినాద్ గారు, ఎస్ మోహన్ రావు గారు, శ్రీ ధర్ గారు Dr సురేష్ గారు, ఎస్ ఉమా మహేశ్వరరావు గారు, రామచంద్ర రావు గారు శిష్టకరణ యువత మానాపురం సురేష్ గారు, వీణం వీరబాబుగారు హాజరయినారు. పిల్లలచేత దేశభక్తిగీతాలు పాడించారు. తదుపరి కార్యవర్గ సమావేశం లో భవిష్యత్తులో చేపట్టబోయే వివిధ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగినది.



## సన్ మూర్తికి పురస్కారం



విశాఖ తూర్పు నియోజక వర్గానికి చెందిన సామాజిక విశ్లేషకులు, సొసైటీ ఫర్ గుడ్ గవర్నెన్స్ వ్యవస్థాపకులు సన్‌మూర్తికి గోపాల పట్నంకు చెందిన జెడి ఫౌండేషన్ సేవా పురస్కారంతో సత్కరించారు. ఫౌండేషన్ అధ్యక్షులు పిన్నమనేని (శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాలలో విశేష ఎవలు అందిస్తున్న చలన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల విశ్రాంత పోలీసు అధికారి లక్ష్మీనారాయణ చే ఆదివారం ఉదయం బహూకరించారు. అందులోను భాగంగా పరిపాలన సంస్కరణలపై ప్రభుత్వాలకు, పాలకులకు వివిధ సూచనలు చేస్తున్న సన్‌మూర్తికి ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా సన్‌మూర్తి మాట్లాడుతూ పరిపాలనను, సేవలను ప్రజలకు చేరువ చేసే, సేవలకు సరళతరం చేసే విధంగా తగు సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగానికి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి స్వామీజీ, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## "ప్లాస్టిక్ ను నివారిద్దాం"

ప్లాస్టిక్ ను నివారించి పర్యావరణ కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ప్రముఖ పారిశ్రామికవేత్త mp జనార్ధన్ పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం శిష్ట కరణ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. ఓబీసీ సాధనకు కృషి చేస్తున్నామని అన్నారు. సమాజ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంత్రి నరసింహ మూర్తి, శేఖర మంత్రి శ్రీనివాసరావు, d. సత్యరావు, గంగవరం గోపీ, రమేష్, బాబు పట్నాయక్, నాగేశ్వరరావు, గురునాదం, రామ్మోహన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు



## బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా శివకుమార్

మన శిష్టకరణం యువ రాజకీయ నాయకుడు, విజయవాడకు చెందిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు బిజెపి ఒబిసి మోర్చా విజయవాడ పార్లమెంటు జిల్లా యూనిట్ ఆఫ్ బి.జె.పి. అధ్యక్షులుగా పదోన్నతి పొందారు. శివకుమార్ గారికి లేఖ శుభాకాంక్షలు.



## పొట్నూరు శ్రీనివాసు కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు

హైదరాబాద్ లో రెండు తెలుగు రాష్ట్రలకు సంబంధించి అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన హైబిజ్ టీవీ మీడియా అవార్డు ల ప్రదానోత్సవ కార్యక్రమం లో బెస్ట్ రూరల్ స్టోరీ కేటగిరి లో సీనియర్ జర్నలిస్ట్, మన శిష్టకరణ సభ్యులు, గోపాలపట్నం నివాసి, పెందుర్తి శిష్టకరణ సభ్యులు హాన్స్ఇండియా స్టాఫ్ రిపోర్టర్ పొట్నూరు శ్రీనివాసు (వాసు) బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు.



## "O.B.C. సాధనే మన ధ్యేయం"

పెదగంట్యాడ, నడుపూరులో శిష్ట కరణాలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విశాఖ జిల్లా శిష్ట కరణాల సంఘం యొక్క ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో మన శిష్టకరణాలను బి.సి.డి లో చేర్చారు. అలాగే నేడు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శిష్ట కరణాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వీరి ఉన్నతికి ఎంతో పాటు పడ్డారని తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. BCD సర్టిఫికెట్ ను శిష్ట కరణ బంధువులందరూ మండల రెవిన్యూ ఆఫీసులో తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కుల పెద్దల అందరి సహకారంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఓబీసీని కూడా సాధించుకుంటామని మంత్రి నరసింహమూర్తి వారి ధీమాను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో డి.సత్యారావు, గంగవరం గోపి, మంత్రి మహేష్, పొట్నూరు నగేశ్, రామ్ మోహన్, బాబు పట్నాయక్, శేఖర్ పట్నాయక్ , మంత్రి శ్రీరాములు మొదలగు వారు ఈ సమావేశంలో పాల్గొన్నారు .

## సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

# వెనుకబడిన శిష్టకరణ సామాజిక వర్గానికి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం చేయూత నివ్వాలి : కేంద్ర మాజీ మంత్రి సుభోధ్ కాంత్ సహాయ్

సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా వెనుకబడిన శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేయూతనందించాలని కేంద్ర మాజీ మంత్రి, అఖిల భారత కాయస్థ మహాసభ జాతీయ అధ్యక్షులు సుభోధ్ కాంత్ సహాయ్ కోరారు. చందానగర్ లోని శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యాలయంలో శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ జాతీయ కన్వీనర్ డీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత కాయస్థ మహాసభ జాతీయ అధ్యక్షులు సుభోధ్ కాంత్ సహాయ్ సభనుద్దేశించి ప్రసంగించారు. శిష్టకరణం, కరణీగర్, కరణం పేరు ఏదైనా అందరం కాయస్తులమేనని, ఐక్యతతో ఓబీసీ సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇరువురు ముఖ్యమంత్రులకు తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. శిష్టకరణ, కరణీగర్, కరణం ల సంక్షేమం కోసం ఇరు రాష్ట్రాల బీసీ కమిషన్ సభ్యులతో చర్చినట్లు ఆయన తెలిపారు. శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ జాతీయ కన్వీనర్ డీవీ కృష్ణారావు మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడిన శిష్టకరణ సామాజిక వర్గాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం అఖిల భారత కాయస్థ మహాసభ జాతీయ అధ్యక్షులు సుభోధ్ కాంత్ సహాయ్ తో శిష్టకరణం, కరణీగర్, కరణం సభ్యులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాయస్థ మహాసభ సౌత్ ఇండియన్ కన్వీనర్ ప్రభాకరన్, శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్, అడిషనల్ ప్రధాన కార్యదర్శి, అఖిల భారత కాయస్థ మహాసభ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు, కోశాధికారి ఉరిటి పార్వతీశం, ఉపాధ్యక్షులు ఆర్. శేషగిరిరావు, హరగోపాల్, మహిళా కార్యదర్శి సత్యలక్ష్మీ,ప్రకాష్ రావు, పార్థ సారధి, ప్రతాప్ రాజ్, ఆనందరావు, జయశ్రీ, శేషరత్నం, వికాస్, తదితరులు పాల్గొన్నారు.




## శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తా: తల్లోజు ఆచారి

ఉమ్మడి రాష్ట్రాలలో అన్నిరంగాలలో వెనుకబడిన శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చోటు కల్పించే దిశగా కృషి చేస్తున్నామని ఎన్ సీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి తెలిపారు. చందానగర్ లోని శిష్టకరణం సంక్షేమ సంఘ కార్యాలయంలో తల్లోజు ఆచారి శిష్టకరణ సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ డీవీ కృష్ణారావు గారి ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎన్ సి బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న శిష్టకరణ ఓబీసీ సాధనకు తనవంతు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఖచ్చితంగా ఓబీసీ జాబితాలో శిష్టకరణ సామాజిక వర్గాన్ని చేర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నేత కొసిరెడ్డి భాస్కర్ రెడ్డి, శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు శేషగిరిరావు, హరగోపాల్, కోశాధికారి పార్వతీశం, సుమన్, నవీన్,అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, పార్థసారది, ప్రకాశరావు, ప్రతాప్ రాజ్, సంతోష్, హరీశ్, వికాస్, శంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు



## కేవలం రాజకీయ హామీలతో బీ సీ సాధించలేరు: కరణీగర్ సమాజానికి వకుళాభరణం హితవు

సమాజ సభ్యుల ఆర్థిక స్థితిగతులు, నిరక్షరాస్యత, నిరుద్యోగత్వం, సామజిక, రాజకీయ బలోపేతం వంటి అంశాలపై సరైన కసరత్తు చేసి, సమగ్ర నివేదికలతో సంబంధిత ప్రభుత్వ శాఖలకు, సముచితమైన వేదికలకు, పలుకుబడి గల రాజకీయ లాబీలకు సమర్పించాల్సి ఉంటుందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కరణి గర సంఘానికి హితవు చెప్పారు. కరణి గర సంఘం హైద్రాబాదులో తెలంగాణ శిష్టకరణ సభ్యులతో ఏర్పరిచిన ఉమ్మడి సమావేశంలో దీపారాధన మరియు క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అయన మాట్లాడుతూ కేవలం రాజకీయ హామీలతో పని జరగదని అన్నారు.

అదే సభలో, శిష్టకరణం తెలంగాణ అధ్యక్షులు, జాతీయ ఓబీసీ సాధన నాయకులు శ్రీ కృష్ణారావు గారు మాట్లాడుతూ దేశంలో ప్రాంతీయంగా పిళ్ళై, పట్నాయక్, కరణీగర్ , శిష్టకరణం వంటి వేరు వేరు పేర్లతో పిలవబడే అందరూ ఒకే కులస్థులమని, ఒకరికొకరు సహకరించుకొంటూ ఎదగాలని సూచించారు. కరణిగర బీ సీ సాధనకు తమ వంతు సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.



# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## శిష్టకరణ సంక్షేమ సంఘం క్యాలెండర్ విడుదల

తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం -2021 క్యాలెండర్ ను ఎన్ సి బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ సీనియర్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు డీ వీ. కృష్ణారావు అతిధులను ఘనంగా సత్కరించి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం వారి డైరీలను, మొమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, కోశాధికారి ఉరిటి పార్వతీశ్వరరావు, మహిళా విభాగం కార్యదర్శి అరసాడ సత్యలక్ష్మీ, కార్యదర్శి శంకర్ పట్నాయక్, నౌపడ వికాస్ తదితరులు పాల్గొన్నారు

### ఫోకస్‌లో లేఖ

తెలంగాణ శిష్టకరణ సంక్షేమ సంఘం కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో "లేఖ"కు పెద్ద పీఠం వేశారు. లేఖ బృందాన్ని అభినందిస్తూ ఆ సంఘం వారు, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా లేఖ రెండవ సంచికను విడుదల చేసారు.






## తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంఘం (టీఎస్ ఎస్ కేఏ) ఈసి సమావేశం

ఆదివారం జనవరి 10వ తేదీ ఉదయం 11:00 గంటలకు హిమాయత్ నగర్ లోని బీసీ భవన్ లో, కరోనా లాక్ డౌన్ తర్వాత తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంఘం (టీఎస్ ఎస్ కే) తొలి ఈసీ సమావేశం జరిగింది.

దీనికి అధ్యక్షులుశ్రీ ఎం.జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నగేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి త్రినాధస్వామి, సంయుక్త కార్యదర్శి మహేశ్ కుమార్, కోశాధికారి సత్యప్రసాద్, సలహాదారు నారాయణరావు మరియు ఇతర ఈసీ సభ్యులు పాల్గొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో స్వర్గస్తులైన శిష్టకరణ సభ్యులకు నివాళులర్పించిన తరువాత, అజెండాలోని జాబితా చేయబడ్డ అంశాలను ప్రస్తావించారు.

త్వరలో అమలు చేయడానికి కొన్ని కార్యాచరణ అంశాలను వ్రాయడం జరిగింది



# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## ఏ ఐ పీ ఎస్ కే వారి “సంక్రాంతి సందడ్లు”

సంక్రాంతి పండుగలో మన శిష్టకరణ ఆడపడుచుల కార్యకలాపాల వీడియోలూ, ఖరగపూర్ సంక్రాంతి సందడ్లూ తదితర రసవత్తర కార్యక్రమాలు వీక్షకుల మనసులను దోచుకొంటూ అఖిలభారత ప్రవాసాంధ్ర శిష్టకరణ సంఘం వారు జనవరి 17వ తేదీన ఆన్లైన్ లో సంక్రాంతి సందడ్లు కార్యక్రమం జరుపుకున్నారు.

శ్రీ ఆర్.రాంజీ రావు గారి (డీ.జీ.ఎం. బిహెచ్ఇఎల్) దంపతుల దీపారాధన, తదుపరి డాక్టర్ శ్రీమతి పల్లవి పాత్రో గారి ప్రార్థనా గీతంతో ప్రారంభమైన కార్యక్రమం సుమారు మూడు గంటలు సాగింది. శ్రీ ఎన్ ఆర్ బీ పట్నాయక్ గారు (మాజీ జనరల్ మేనేజర్ ఎస్ బీ ఐ) కెప్టెన్ సర్జెంట్ వాడడ రమన్ గోపాల్ పట్నాయక్ గారు (హార్ట్ స్పెషలిస్ట్) ఖరగపూర్ అథితులుగా విచ్చేసారు.


కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ బెహరా రమేష్ చంద్ర పట్నాయక్ గారు (రాయపూర్), కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ వాడడ ఉమామహేశ్వరరావు గారు (ఖరగపూర్ ) సంఘం చేస్తున్న కార్య కలాపాలను గూర్చి వివరిస్తూ భవిష్యత్తులో జరగబోవు కార్యక్రమాలను గూర్చి తెలియ జేసేరు.


డాక్టర్ శ్రీమతి మురహరిరావు ఉమాగాంధీ గారు (విశాఖపట్నం), ఉపాధ్యక్షులు డాక్టర్ చౌదరి ప్రసాద్ గారు (బెంగుళూరు) మరియు శ్రీ డొంకాడ అనంత ప్రసాద్ గారు (హైద్రాబాదు) విశేష అతిథులుగా కార్యక్రమంలో పాల్గొని మన శిష్టకరణ జాతి చరిత్రను చక్కగా వివరించారు.

శ్రీ బలివాడ హరిమోహన్ పాత్రో గారు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయగా, శ్రీ ప్రణీత్ డబ్బీరు గారు (నాగపూర్) మరియు శ్రీ వినయ్ డబ్బీరు గారు (అమెరికా) నుండి సాంకేతికసహకారంతో, శ్రీమతి మంత్రి సంధ్య రాజ్ గారు మరియు శ్రీమతి దశమంతరావు అనురాధ గారు కార్యక్రమానికి కాంపియర్లు గా వ్యవహరించారు. శ్రీమతి బలివాడ మాధవి పాత్రో గారి ధన్యవాద ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది.










## "శిష్ట వెలుగు" మొదటి సంచిక విడుదల

శుక్రవారం, 01-01-2021 రాత్రి 8:00 గంటలకు ఎంతో వైభవంగా నిర్వహించిన ఆవిష్కరణ కార్యక్రమంలో "శిష్ట వెలుగు" అనే త్రైమాసిక పత్రిక యొక్క మొదటి సంచికను ఏ ఐ పీ ఎస్ కే వారు విడుదల చేసేరు.

మన సమాజానికి చెందిన వృద్ధురాలు, 90 ఏళ్ల శ్రీమతి నాగుమంత్రి సేషు బాయి, దివంగత శ్రీ నాగుమంత్రి నర్సింగ్ రావు రిటైర్డ్ చీఫ్ యార్డ్ మాస్టర్ ఆఫ్ ఎస్. ఇ. రైల్వే, రాయ్ పూర్ వారి భార్య, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి వై. రాజకుమారి పాత్రో, పోషకులు - ఏ ఐ పీ ఎస్ కే, అధ్యక్షత వహించి ఈ వార్తాలేఖను విడుదల చేశారు.

ఆకట్టుకునే విధంగా తయారు చేయబడిన ఈ 16 పేజీల వార్తాపత్రిక లో ఏ ఐ పీ ఎస్ కే యొక్క ప్రముఖ సభ్యుల నుంచి సందేశాలు, అనేకమంది మన సమాజ సభ్యుల ప్రతిభానైపుణ్యాలు, ఏర్పాటైన అతి స్వల్ప కాలంలో ఏ ఐ పీ ఎస్ కే నిర్వహించిన వివిధ వివిధ కార్యక్రమములు, మరియు సెలబ్రిటీ హోదా పొందిన వారితో సహా మన సంఘంలో గణనీయమైన విజయాలను సాధించిన వారి గురుంచి, ప్రస్తావించడం జరిగింది. ఒకటి రెండు వ్యాసాలు తెలుగులో కూడా ప్రచురించడం జరిగింది.

లేఖ మొదటి సంచిక విడుదల కూడా శిష్ట వెలుగులో ప్రస్తావించడం జరిగింది.


SISTA VELUGU
“The Voice of Sistakaranams”

Inaugural Quarterly Bilingual Newsletter of All India Pravasandhra Sista Karana Association

Vol. No.1 | 1st- January 2021 | Issue No. 1 | October-December-2020

In house circulation within Sistakaranam Community Only

**Our Vision-2025**

By 2025, AIPSKA will be globally visible bringing all our community families under one umbrella. It will be consistently growing nurturing our rich traditions and value-based culture. AIPSKA will help grow youth and women in particular and others in general. AIPSKA will be gender balanced and adapting to new trends amply apt to community's core values.

**Our Mission**

AIPSKA will contribute to the all-round development of SISTAKARANAM community through various value-based activities. It will work to protect and connect to our culturally rich roots and traditions. AIPSKA will help to empower all age groups in the community with gender synthesis so that all members together play a constructive role in society and establish its visibility.

**Sista Velugu News Letter Launch Ceremony**

The SISTA VELUGU- THE VOICE OF SISTAKARNAMS Launch Ceremony date :- 1/01/2021 (Friday) @8pm Venue :- Virtually through Zoom

**Smt. Nagumantri Seshu Bai**, the grand old lady has kindly consented to be the **Chief Guest** and bless the occasion.

**Smt. Y. Rajkumari Patro** - Patron - A. I. P. S. K. A will preside over the function as **Guest of Honour** and release the **SISTA VELUGU** – “The Voice of Sistakaranams” ceremoniously

**Know your Chief Guest..!!**

The grand old lady Smt. Nagumantri Seshu Bai, wife of Late Sri. Nagumantri Narsingh Rao retired Chief Yard Master of S. E. Railway, Raipur. She is born on 1 January 1931 and blessed with 3 sons & 3 daughters, 9 grandchildren and 6 great-grand children. The diva of SISTAKARNAM FAMILIES possesses with time tested life skills and a learned personality on various traditional rituals of our Community

Smt. Nagumantri Seshu Bai
Chief Guest

Wish you Happy New Year and Sankranti to our Sistakaranam Family-Sista Velugu Team

2021 HAPPY NEW YEAR

**Dr. G. S. Patnaik**
**Chief Patron-AIPSKA**

Message

It gives me immense pleasure to understand that our Telugu Karanam Samajam will be releasing its news letter-**Sista Velugu** shortly. Let the AIPSKA blossom with fragrance through this newsletter. I am sure our veterans will spice it with more information.
Keep it ongoing.

**Shri B Ramesh C Patnaik**
**President -AIPSKA**

Message

We the SISTAKARNAMS, are the most fortunate on the planet earth to have born with rich cultural values and ethos which has spiritual base and Mythological origin. We were privileged to enjoy the goodwill of royal dynasties and were given the greatest responsibilities to manage their administrative setups in recognition of our intellectual caliber, utmost loyalty, work culture and commitment. We always believed in WORK IS WORSHIP- SERVICE TO HUMANITY IS SERVICE TO GOD.

As days passed, with emerging of INDEPENDENT INDIA, our fore-fathers were deployed in Government Village administrative responsibilities which they did with utmost sincerity and commitment. With emerging of modern technology, some of our bright youth after acquiring higher academic qualifications in different fields such as engineering, medical, legal, administration, etc., phased out to earn their livelihood and settled in different parts of India and Abroad.

ALL INDIA PRAVASANDHRA SISTAKARNA ASSOCIATION (AIPSKA) is formed with the sole idea to bring our scattered community under one umbrella to strengthen our bonds of relations and exchange of our cultural values. With this in mind, we have started working hard to organize various activities, initially to locate and bring-in our family members to a single platform to know each other and their whereabouts. Thus, we were able to organize activities to connect to our value system, traditions, festivals, rituals, etc., which is being enjoyed by our family members from all over.

SISTA VELUGU, a quarterly newsletter is a maiden effort to communicate with each other on various activities in different spheres and circulate amongst our fraternity. I convey my best wishes to all the members who are involved in this tireless effort virtually and bring out the NEWS LETTER.

“If you Light a Lamp for someone else, it will also lighten your path”

Page-1


SISTA VELUGU

**Insight-AIPSKA**

AIPSKA is a service-oriented organization for the benefit of members of Sistakaranam Community in India and abroad. The Registered Office of "ALL INDIA PRAVASANDHRA SISTAKARANA ASSOCIATION" shall be located at 201/A, VINIT ESTATE, SHANKARNAGAR, RAIPUR - 492007 (C.G) having inter-alia its affiliated States / UTs Units viz., ODISHA, WEST BENGAL, CHHATTISGARH, KARNATAKA, JHARKHAND, DELHI, MADHYA PRADESH, HIMACHAL PRADESH, GUJARAT, MAHARASTRA, TAMILNADU, PUNJAB, HARYANA & CHANDIGARH and others like Bihar, Sikkim and all North Eastern States of India, in due course.

The First Online Zoom meeting of the proposed Executive Body was held on the 12th September 2020. Sri Hari Mohan Patro (Bhubaneswar-Odisha) welcomed all the members and requested to introduce themselves. Sri V. Umamaheswar Rao of Kharagpur-West Bengal (Working President-elect) read over names of the Proposed Executive Body members and sought for approval. The members approved the panel of Executive Committee unanimously. Sri Hari Mohan Patro (General Secretary-elect) read over the objects of the Association.

Sri Umamaheswar Rao explained the necessity of formation of this Association and invited discussions. Sri Chowdari Prasad of Bangalore-Karnataka (Vice President-elect) raised some points and sought clarifications. Sri Rao clarified each and every point. Sri Behara Ramesh Patnaik of Raipur-CG (President-elect) acknowledged the suggestions placed by members for upliftment of Sistakarana Community and the new organization. Members expressed strong desire to have Executive Body zoom meetings every month. The General Secretary-elect proposed a vote of thanks.

**Leveraging Social Media**

All Internal communications among the Members / Executive Body / Organising Teams for various events are carried out through emails and WhatsApp groups. Besides, a Facebook page AIPSKA Patnaiks Raipur (AIPSKA Patnaiks Raipur | Facebook) was started to promote various activities as also announce achievements of Sistakaranas in the past and now. As on date, more than 460 members joined the group from India, USA, Canada, Germany, Australia, Singapore, Qatar, Oman, Kuwait and Denmark. Similarly, from within India, almost all States / major Cities / Towns are being represented in the networking sharing news, views and cultural accomplishments. Proposals are on to launch a dynamic website shortly, in addition to SISTA VELUGU.

**Key Event Management Team**

AIPSKA Events

01 RAGA TARANGINI – Dr. Chowdari Prasad,Smt. M. Sandhya Raj,Sri. N.K Praveen

02 RAGA NATYA TARANGINI – Dr. Chowdari Prasad,Smt. M Sandya Raj ,Ku.D.Neha Sri. B.Shashank

03 SISTA MEDHA – Smt. Rajeshwari Patro, Smt. Suman Patnaik Sri. Govind Patnaik, Sri. B.Shashank

04 TAMASOMA JYOTIRGAMAYA – Smt. Vandana Adivishnu, Smt. B.Madhavi, Smt. M. Sandhya Raj, Smt. B.Rashmi Patnaik, Smt. Rama Satya Devi, Sri. Sai Abhishek

05 MANA NOMULU MANA VRATALU – Smt. M. Sandhya Raj, Smt. N. Shyamala, Smt. B.Madhavi, Smt. B.Rashmi Patnaik, Sri. B.Shashank

**Milestone**

MNMV – Mana Nomulu – Mana Vrathalu Our Traditions-8th Dec'20

TJ – Tamasoma Jyothirgamaya Diwali Milan-Nov 21, 2020

SM – Sista Medha Quiz Event-8th Nov'20

RNT – Raga Natya Tarangini Dancing Event-24th Oct'20

RT – Raga Tarangini-Musical Event 10th Oct'20

# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు




### వినూత్నంగా గా కలం స్నేహితుల జనవరి కార్యక్రమాలు

## కుటుంబ పరిచయాలు

కలం స్నేహితుల సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకే విధంగా తాదాత్మ్యత చెందే విధంగా అద్భుతరీతిలో చక్కగా స్పందించి మనోరంజకంగా కుటుంబ సభ్యుల పరిచయం జరిగింది. దాదాపు 100 మంది సభ్యులు, తమ, తమ కుటుంబ పరుచయం లో పాల్గొన్నారు.

శ్రీ బలివాడ సత్యారావుగారి మాటలలో. ...

*మనం మనం పరిచయం ఎందుకో ఎందుకో?*

*ఈ తాపత్రయం ఎందుకో*
*చెట్టు కొకరు పుట్టకొకరు*
*చెల్లాచెదురైనాం*
*ఉద్యోగం వ్యాపారం*
*వ్యవహారం రీత్యా*
*పిల్లా పాపలు చదువులకోసం*
*ఈ పయనం అందలం కోసమే*
*కులం కూడ దన్నుంటే*
*గుమ్మటమవుదుందని*
*తెలుసుకో!*
*ఆర్థికం గా బాగున్నా*
*సంఘీబావం కాలేకున్నాం*
*ఎందుకో ఈ విడివడి*
*బ్రతుకుతెరువు దూరం*
*తప్పు బంధాలకు కాదని*
*ఋజువు చేద్దాం*
*కలం స్నేహం*
*కలుపుతుంది*
*మనలను*
*పనులెన్నున్నా గాని*
*చేయి చేయి కలపండని*
*చేయూత నివ్వండి*
*మన బంధు ఎక్కడెక్కడున్న*
*అడ్రసు గల్లంతవుతున్నాం*
*అందుకో కలం పిలుపు*
*ఆనందం పంచుకోనుండి..*
*మనవాళ్ళు లక్షల్లో ఉన్న*
*లెక్క తప్పుతుంది*
*సరైన లెక్కల కోసం*
*సంఘీబావం చేద్దాం*
*ఎందరో మేధావులకు*
*వందనాలతో*

శ్రీ గౌరిప్రసాద్ కరకవలస గారు మాట్లాడుతూ..

*పండుగతో మన కుటుంబపరిచయాలు..*
*ఆనందాతిసాయాలు..*
*కనుమరోజున కులాసాగా..*
*కమనీయ ముచ్చట గొలిపే..*
*కుటుంబాచిత్రాలుతో..*
*కలంస్నేహితులుమే కాదు*
*కులబంధువులమే అనిచాటిచెప్పే...*
*మనం కలం స్నేహితుల గ్రూప్..*
*ఇంకా మునుముందుకు*
*దూకుడుగా దూసుకెళ్లా...*
*సాహిత్య రంగంలో,*
*సాహితీ వేత్తలుగా మిగులుదాం..*
*శిష్టకరణ జాతికి పేరును తెద్దాం..*
*తెలుగు వెలుగై..ప్రకాశింప చేద్దాం*
*వాడ..వాడల,దేశ,విదేశ స్థాయిలో..*
*పరిచయమైన వారందరికీ వందనాలు..*

## వినూత్న చిత్రం మాస్క్ పైన కవితలు



25/01/21 న *చిత్రకవిత * కార్యక్రమము లో 50 కవులు పైగా కవితలు అల్లారు. అత్యద్భుతంగా కవితలు వెల్లివెరిశాయి. మాస్క్ పై ఇన్ని కవితలున్నాయా! మనందరికి ఆశ్చర్యమే మరి. అదే శిష్టకరణం కలం గొప్పతనం అని చెప్పాలి. చిత్రం పై కవితలలో పాల్గొన్న వారందరికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతూ! ఇలాగే కరణం కలం వాడి వేడి పోలేదని నిరూపించుకుందాం అని చిత్ర కవితనిర్వాహకులు శ్రీ గౌరిప్రసాద్ మరియూ అడ్మిన్స్ తెలిపారు.

## సందర్భోచిత కవిత కార్యక్రమం

26-1-2021తేదీన భారతదేశ సర్వసత్తాక గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన కలం స్నేహితుల సభ్యులు "సందర్భోచిత కవిత" కార్యక్రమం లో భాగంగా "రిపబ్లిక్ డే" ను ఉద్దేశించి, శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు గారి అధ్యక్షతన 45 కవులు తమ దేశభక్తిని అక్షర రూపము లో పొందుపరిచారు.

- సంకలనం: జె వి చంద్రబాబు.

## ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ కలియక

కరణము లెల్లరూకలిసే... కలముతోడ౿..

జగతిని వెలిసే..... ప్రగతితోడ..

తెలుగు బాషాభిమానులై..

వెలుగుపరిచే..కులస్తుల,సాహిత్య,కళాకారులందరును

ఏకమై, మమేకమై , బృందమై...ఏకధాటిగా..

సాహిత్య కార్యక్రమా లలో నిమగ్నమై...

దిన..దిన..ప్రవర్ధమానమై...

"కలం స్నేహితులు"...బృందం.............

ఒకే వేదికపై.. ఆత్మీయ కలియకై...

31/01/2021 రోజు కలం స్నేహితులు అధ్యక్షులు బలివాడ సత్యా రావు గారి ఆహ్వానం మేరకు సత్యా రావు గారి నివాసం లో జరిగిన కలం స్నేహితుల కవితా ఆత్మీయ ఘోష కార్యక్రమం లో అధ్యక్షులు బలివాడ సత్యా రావు గారు సంధానకర్త Dr డబ్బీరు గోవిందరావు మాస్టర్ గారి దంపతులు, అడ్మిన్ సర్వశ్రీ కరకవలస గౌరీప్రసాద్ గారు, మరో అడ్మిన్ శ్రీ బలివాడ హరిబాబు గారు సభ్యులు జగ్గుమంత్రి శ్రావణి దంపతులు, శ్రీ బెహరా రాజేష్ గారు శ్రీ బలివాడ సుధీర్ దంపతులు శ్రీమతి బలివాడ ఇందిరా గారు శ్రీమతి బెహరా రేవతి గారు పాల్గొని ఈ కూటమి (కుటుంబం ) ఒకటై కదలడం శుభ పరిణామం! అంతా తామై నిర్వహించిన ఈ సభ సక్సెస్ కు శ్రీకారం చుట్టిన శ్రీ బలివాడ సత్యా రావు గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియపరిచారు మరియు ఈ కలంస్నేహితులు గ్రూప్ లో జరిగే కార్యక్రమంల తో కూడిన బుక్ త్వరలో విడుదలకు చర్చించారు.

సంకలనం: జె వి చంద్రబాబు, కలం స్నేహితులు, హైద్రాబాద్.




## బాలల కథలపోటీలో "భలే సాహసం" ఎంపిక

విశాఖసంస్కృతి మాసపత్రిక వారు నిర్వహించిన బాలల కథలపోటీలో సాధారణ ప్రచురణకు మన శ్రీ బి వి పట్నాయక్, పార్వతీపురం వారి కథ "భలే సాహసం" ఎంపికయింది.. మొత్తం ఎంపికైన 31 కథలలో మన శిష్టకరణ సాహితీకారులలో ఒక్క బివిపట్నాయక్ గారిదే ఉంది. వారికి అభినందనలు

# సౌభ్రాతృత్వ పుట —బిజినెస్ మాన్



## ఎం ఎస్ ఎం ఈ నిర్వచనం

ఎమ్ ఎస్ ఎమ్ ఈ అంటే మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ ప్రైజెస్. భారత ప్రభుత్వం, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఈ రంగానికి చట్టపరమైన అస్థిత్వాన్ని ఇవ్వడానికి ఎమ్ ఎస్ ఎమ్ ఈ అభివృద్ధి చట్టం 2006 గా పిలవబడే ఒక సమగ్ర చట్టాన్ని తీసుకొచ్చింది.

ఈ చట్టం వ్యాపార సంస్థల ను రెండు వర్గాలుగా వర్గీకరించింది. అవి:

1. తయారీ సంస్థలు, ఇక్కడ సంస్థ వస్తువుల ఉత్పత్తిలో నిమగ్నమై నవి, ఒక పెన్, పెన్సిల్, మెషిన్, సబ్బులు, కాస్మోటిక్స్, మొబైల్ ఫోన్ మొదలైనవి.

2. సేవలు అందించే సంస్థలు, ఉదాహరణకు, రవాణా సేవ, హోటల్స్, కన్సల్టెన్సీ, పరీక్ష ప్రయోగశాల లు మొదలైనవి.

ఎం ఎస్ ఎం ఈ యొక్క వర్గీకరణ:

01-06-2020 నాటి ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వశాఖ వారి నోటిఫికేషన్ S.O.1702 (E) ప్రకారం:

i) సూక్ష్మ సంస్థ (మైక్రో ఎంటర్ ప్రైజ్), కర్మాగారము, యంత్రాలు లేదా పరికరాలలో కోటి రూపాయలకు మించని పెట్టుబడి. రూ. ఐదు కోట్లకు మించని టర్నోవర్.

ii) చిన్న సంస్థ (స్మాల్ ఎంటర్ ప్రైజ్), కర్మాగారము, యంత్రాలు లేదా పరికరాలలో పది కోట్ల రూపాయలకు మించని పెట్టుబడి. రూ. యాభై కోట్లకు మించని టర్నోవర్.

ii) మధ్య తరహా సంస్థ (మీడియం ఎంటర్ ప్రైజ్), కర్మాగారము, యంత్రాలు లేదా పరికరాలలో యాభై కోట్ల రూపాయలకు మించని పెట్టుబడి. రూ. రెండు వందల యాభై కోట్లకు మించని టర్నోవర్.

| సంస్థ వర్గీకరణ | పెట్టుబడి పరిమితి | టర్నోవర్ |
|---|---|---|
| సూక్ష్మ (మైక్రో) | కోటి రూపాయలు | ఐదు కోట్ల రూపాయలు |
| చిన్న (స్మాల్) | పది కోట్ల రూపాయలు | యాభై కోట్ల రూపాయలు |
| మధ్య తరహా (మీడియం) | యాభై కోట్ల రూపాయలు | రెండు వందల యాభై కోట్ల రూపాయలు |

- సంకలనం: అయ్యనమహంతి రామకృష్ణరావు .


వాణిజ్య ప్రకటన




వాణిజ్య ప్రకటన




కుటస్థ యోగాలయ శ్రీ శేఖరమంత్రి కోదండ స్వరూప్ గారి శ్రీమతి శశి వదన గారు నిర్వహిస్తున్నారు.

# ప్రతిభాస్థలి

## చిత్రలేఖనంలో వాండ్రంగి వాసంతి ప్రతిభ






టెక్కలికి చెందిన వాండ్రంగి వాసంతి చిత్రలేఖనంలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు,

ప్రపంచ స్థాయి ఆన్లైన్ చిత్రలేఖనం పోటీల్లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ప్రపంచస్థాయి తెలుగు కల్చరల్ ఫెస్ట్ 2020 లో ఈమె మూడంచెల వ్యవస్థ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు ఇందుకుగాను ఆమెను నిర్వాహకులు ప్రశంసించారు ఈ మేరకు తానా వారు ప్రశంశ పత్రాన్ని అందజేశారు ఈమె కరోనా లాక్డౌన్ ఈ సమయంలో చాలా ఆన్లైన్ పోటీలలో పాల్గొని తమ యొక్క ప్రతిభకు గాను ప్రశంసలు పొందారు.

చిన్నప్పటినుండి తనకు చిత్రలేఖనం పై ఎంత ఆసక్తి ఉండేదని వివాహానంతరం తన భర్త వాండ్రంగి సీతారామ నాగేంద్రప్రసాద్ ఎంతగానో ప్రోత్సహించి చిత్రలేఖనంలో టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ అయ్యేటట్లు ప్రోత్సహించారని అలాగే చిత్రలేఖన పోటీలలో పాల్గొనేటట్లు చేస్తున్నారని తెలియజేశారు.








ఆంధ్రప్రభ | శ్రీకాకుళం | 5

ప్రపంచస్థాయి చిత్రలేఖనంలో 'తానా' సర్టిఫికెట్ పొందిన వాసంతి

టెక్కలి, సెప్టెంబర్ 12 (ప్రభ న్యూస్): తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) వారు జూలై 24 నుండి ఆగస్టు 2వ తేదీ వరకూ నిర్వహించిన ప్రపంచస్థాయి 'వరల్డ్ తెలుగు కల్చరల్ ఫెస్ట్ 2020' లో భాగంగా వివిధ స్థాయిలో నిర్వహించిన ప్రపంచస్థాయి చిత్రలేఖనం పోటీలో పాల్గొని ఫైనల్స్‌లో మంచి ప్రతిభ కనబరిచిన స్థానిక వెంకటేశ్వరకాలనీ 3వ లైన్‌లో నివసిస్తున్న వాండ్రంగి వాసంతి తానా నుండి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈమె భర్త స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్నారు. కాగా తానా సర్టిఫికెట్ పొందిన వాసంతిని ఆదిత్య కళాశాల సిబ్బందితోపాటు, స్థానికులు అభినందనలు తెలియజేసారు.






### చిత్రలేఖనంలో సంతవురిటి మహిళ ప్రతిభ

జి.సిగడాం: ప్రపంచ స్థాయి ఆన్‌లైన్ చిత్రలేఖనం పోటీల్లో సంతవురిటి గ్రామానికి చెందిన గృహిణి వాండ్రంగి వాసంతి ప్రతిభ కనబరిచారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) ప్రపంచ స్థాయి తెలుగు కల్చరల్ ఫెస్ట్-2020 నిర్వహించింది. అందులో భాగంగా జూలై 24 నుంచి ఆగస్టు 2 వరకు చిత్రలేఖనంతో పాటు వివిధ పోటీలు ఆన్‌లైన్‌లో జరిగాయి. చిత్ర లేఖనంలో వాసంతి విజేతగా నిలిచింది. ఈ మేరకు తానా నుంచి ప్రశంసాపత్రం లభించింది. వాసంతి భర్త ప్రసాద్ టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్నారు.










సాక్షి శ్రీకాకుళం

### వాసంతికి తానా ప్రశంస

టెక్కలి: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ స్థాయి తెలుగు ఉత్స వాల్లో భాగంగా టెక్కలికి చెం దిన వాండ్రంగి వాసంతిని నిర్వాహకులు ప్రశంసించారు. జూలై 24 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహిం చిన ఉత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం విభాగంలో వాసంతి ప్రతిభ పట్ల నిర్వాహకులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు వాసంతిని స్థాని కులు బుధవారం అభినందించారు.

వాసంతి





# భువన కరణం

## డా. చౌదరి ప్రసాద్ - బ్యాంకు అధికారి, విద్యావేత్త, సమాజ ప్రముఖులు

హైదరాబాద్, బెంగళూరులలో ఉన్న శిష్టకరణాలకు ప్రొఫెసర్ డాక్టర్ చౌదరి ప్రసాద్ గారి పరిచయం అవసరం లేదు. నిజానికి, అతను దేశంలో ఎక్కడ నివసించినా లేదా సందర్శించినా అక్కడ మన బంధువులతో కలివిడిగా ఉండే చురుకైన వ్యక్తిగా సామాజిక వర్గాల్లో అందరికీ గురుతే. ఇప్పుడైతే, తన అంతర్జాల అవగాహనతో, ప్రపంచవ్యాప్తంగా కరణాలను కలుపుకుపోతున్న వ్యక్తిగా సుపరిచితుడు.

వృత్తిపరంగా, 1971 ఏప్రిల్ లో ఆంధ్రా బ్యాంక్ లో తన కెరీర్ ను ప్రారంభించి, 1971 నవంబర్ లో ఎస్ బి ఐ, హైద్రాబాద్ కు మారారు, అక్కడ 1990 నరికి చీఫ్ మేనేజర్ గా ఎదిగారు, హైదరాబాద్ మరియు ముంబైలలో పనిచేస్తూ జనరల్ బ్యాంకింగ్, ఫారిన్ ఎక్స్చేంజ్ మరియు అగ్రికల్చరల్ ఫైనాన్స్ లో నైపుణ్యం సంపాదించారు. 1993 ఏప్రిల్ లో ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

1993 మరియు 1999 మధ్య, వండర్ గ్రానైట్స్ ప్రయివేట్ లిమిటెడ్, లీఫిన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మరియు వైశ్యా బ్యాంక్ లీజింగ్ లిమిటెడ్ అనే మూడు కంపెనీలకు వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసి, ఆ తరువాత విద్యా రంగానికి మారారు.

1999 మరియు 2019 మధ్య కాలంలో టిఎపిఎమ్ఐ, మణిపాల్ లో అసోసియేట్ ప్రొఫెసర్ కమ్ ఛైర్మన్-అడ్మిషన్స్ గా ప్రారంభించి, ప్రొఫెసర్ మరియు డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్) గా ఎదిగి; అలయన్స్ బిజినెస్ స్కూల్ లో ప్రొఫెసర్ కమ్ రిజిస్ట్రార్ గా; IFIM బిజినెస్ స్కూలు లో డీన్ (P&D) గా; రిమ్స్ బెంగళూరు లో డీన్ గా; మరియు శాంతా గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్, బెంగళూరు లో అకడమిక్ ఎడ్వైజర్ గా పని చేసారు.

బ్యాంకింగ్, మేనేజ్ మెంట్ ఎడ్యుకేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మొదలైన అంశాలపై జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 30 పరిశోధనా పత్రాలను ఆయన సమర్పించారు/ ప్రచురించారు. అనేక సంస్థల బోర్డ్ ఆఫ్ స్టడీస్ లో సభ్యులుగా, పత్రికల సంపాదకులుగా ఉన్నారు. ఆయన ఐ.ఐ.బి.ఎఫ్, ఐ.ఎం.ఎ, ఇ.ఎస్.డి మరియు ఎస్.బి.ఐ పెన్షనర్స్ అసోసియేషన్ లో జీవిత సభ్యులు.

ప్రొఫెసర్ చౌదరి ప్రసాద్ కు 2018లో బ్యాంకాక్, థాయ్ లాండ్ లో పనామాలోని యూనివర్సిటీ ఆఫ్ స్వాహిలీ ద్వారా కామర్స్ లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.

మణిపాల్ లోని లయన్స్ క్లబ్ లో 15 సంవత్సరాలు క్రియాశీలకంగా పనిచేస్తూ 2013-14 కు అధ్యక్షులుగా ఉన్నారు.

హాంగ్ కాంగ్, సింగపూర్, మలేషియా, థాయ్ లాండ్, జర్మనీ, హాలెండ్, బెల్జియం, లక్సెంబర్గ్, మొరాకో, షాంఘై & ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.



ఆయనకి ఆసక్తి ఉన్న అంశాలు అకడమిక్ అడ్మినిస్ట్రేషన్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, మైక్రో ఫైనాన్స్, రూరల్ డెవలప్ మెంట్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, బ్రాండింగ్ అండ్ ప్రమోషన్లు, బిజినెస్ లా, బి-స్కూల్స్ ర్యాంకింగ్/అక్రిడిటేషన్ వంటి అంశాలు.

అయన గురించి మరిన్ని వివరాలకు:

https://www.facebook.com/chowdarip1
https://www.linkedin.com/in/chowdarip/
https://twitter.com/ChowdariProf
https://www.youtube.com/user/chowdariprasad




2014లో టిఎపిఐఎంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంతో ప్రొఫెసర్ డా. చౌదరి ప్రసాద్.



2013లో అప్పటి కేంద్ర హెచ్ ఆర్ డీ మంత్రి డాక్టర్ శశి థరూర్ నుంచి అవార్డు అందుకుంటున్న దృశ్యం.

### యూట్యూబ్ ఔత్సాహికులు

డాక్టర్ చౌదరి ప్రసాద్ మంచి గాయకులు. తరచుగా కరావోకే గానం చేసి, యూట్యూబ్ ("చౌదరి ప్రసాద్" - YouTube) మరియు స్టార్ మేకర్ యాప్ లలో పోస్ట్ చేస్తుంటారు (హిందీ, తెలుగు లో; దాదాపు 3,000 పాటలు; సోలో, గజల్స్ మరియు యుగళ గీతలు).




### ఆయన కుటుంబం

డా. ప్రసాద్ భార్య శ్రీమతి గంగా ప్రసాద్, బి.ఎస్.సి., బి.ఎడ్., రిటైర్డ్ ప్రిన్సిపాల్. ఇప్పుడు యువ విద్యార్థులకు క్యాల్క్యులస్/మ్యాథ్స్ ఆన్ లైన్ బోధన చేస్తున్నారు. వీరి ఏకైక కుమార్తె శ్రీమతి స్రవంతి చౌదరి, బి.ఇ., ఎం.బి.ఎ. శ్రీ కృష్ణ కుమార్ ను వివాహం చేసుకున్నారు. బెంగళూరులోని రెండు ప్రముఖ కంపెనీల్లో మార్కెటింగ్ మేనేజర్ గా ఐదు సంవత్సరాలు పనిచేసారు. వారు ఇప్పుడు ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ లో నివసిస్తున్నారు.

ఆయన తల్లిదండ్రులు దివంగత శ్రీ చౌదరి షణ్ముఖరావు & శ్రీమతి చౌదరి సుగుణవతి. ఆయన స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి.ఆయన సాలూరు పట్టణంలో 19 అక్టోబర్ 1952న జన్మించారు.






లయన్స్ క్లబ్ మణిపాల్ లో తన అరవైవ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ, లయన్స్, లయనెస్సెస్ మరియు కబ్స్ తో.

# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.



## భావి వధువులు

| | |
|---|---|
| పేరు | స్వాతి |
| ఇంటిపేరు | కంటి మహంతి |
| తండ్రి పేరు | సత్యనారాయణ |
| గోత్రం | కౌషిక గోత్రం |
| పుట్టిన తేది | 21-నవంబర్ -1993 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5 ' |
| రంగు | తెలుపు |
| వృత్తి | - - |
| చిరునామా | హౌస్ నెం: 49, అంబేద్కర్ కంటోన్మెంట్, విజయనగరం |
| ఫోన్ నంబర్. | 8247029109 9866608745 |

| | |
|---|---|
| పేరు | సుధా రాణి |
| ఇంటిపేరు | కోటా |
| తండ్రి పేరు | రాము |
| గోత్రం | వసిస్తా |
| పుట్టిన తేది | 25-నవంబర్ -1990 |
| నక్షత్రం | ధనిస్తా |
| ఎత్తు | 5'5 " |
| రంగు | |
| వృత్తి | |
| చిరునామా | తదేపల్లిగుడెం |
| ఫోన్ నంబర్. | 9581533252 |

| | |
|---|---|
| పేరు | స్వర్ణ లత |
| ఇంటిపేరు | కురాడ |
| తండ్రి పేరు | హరికేశ్వర రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 18-డిసెంబర్ -1997 |
| నక్షత్రం | అష్లేష |
| ఎత్తు | 5'4 " |
| రంగు | ఫెయిర్ |
| వృత్తి | . . |
| చిరునామా | గజపతినగరం, విజయనగరం జిల్లా |
| ఫోన్ నంబర్. | 9160934735 |

| | |
|---|---|
| పేరు | మౌనిక |
| ఇంటిపేరు | మురహరిరావు |
| తండ్రి పేరు | శ్రీనివాస రావు |
| గోత్రం | కౌండిని |
| పుట్టిన తేది | 12-డిసెంబర్ -1993 |
| నక్షత్రం | అనురాధ |
| ఎత్తు | 5'3 |
| రంగు | తెలుపు |
| వృత్తి | ఉద్యోగి ఎంఫాసిస్ లిమిటెడ్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 8121762907 9885920243 |

| | |
|---|---|
| పేరు | వినీత |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | కుర్మా రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 2-నవంబర్ -1993 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5'3 " |
| రంగు | |
| వృత్తి | వ్యాపారం స్వయం |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9131132301 9406351868 |

| | |
|---|---|
| పేరు | బిందు శ్రావణి |
| ఇంటిపేరు | పరసుమహంతి |
| తండ్రి పేరు | శ్రీనివాసు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 21-సెప్టెంబర్ -1996 |
| నక్షత్రం | |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ఉద్యోగం ఇంటెలెక్ట్ ఇంక్. |
| చిరునామా | విజయవాడ |
| ఫోన్ నంబర్. | 9966839356 |

| | |
|---|---|
| పేరు | ప్రశాంతి |
| ఇంటిపేరు | పట్లపు |
| తండ్రి పేరు | సత్యనారాయణ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-జూలై -1992 |
| నక్షత్రం | పుష్య |
| ఎత్తు | 5'4 " |
| రంగు | |
| వృత్తి | ఉద్యోగి యష్ టెక్నాలజీస్ |
| చిరునామా | హైదరాబాద్ |
| ఫోన్ నంబర్. | 9440031103 9491635707 |

| | |
|---|---|
| పేరు | దీప్తి |
| ఇంటిపేరు | పోట్నూరు |
| తండ్రి పేరు | సత్యనారాయణ |
| గోత్రం | |
| పుట్టిన తేది | 26-మార్చ్ -1990 |
| నక్షత్రం | పూర్వాభాద్ర |
| ఎత్తు | 5'3 " |
| రంగు | |
| వృత్తి | |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9705162229 |

| | |
|---|---|
| పేరు | నిరుపమ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | వెంకటేశ్వర రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 6-మే -1995 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5'4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | జూనియర్ పెర్సనెల్ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ |
| చిరునామా | నరసన్నపేట శ్రీకాకుళం |
| ఫోన్ నంబర్. | 9849471226 |

| | |
|---|---|
| పేరు | లిఖిత |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | భాస్కర్ రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 3-మార్చ్ -1998 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5'0 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ఉద్యోగి ఎం ఈ ఎస్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9178147754 9849040256 |



# వివాహ వేదిక



## భావి వరులు

| | |
|---|---|
| పేరు | రాహుల్ రాయ్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | |
| గోత్రం | |
| పుట్టిన తేది | 17-సెప్టెంబర్ -1990 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5'6" |
| రంగు | |
| వృత్తి | మేనేజర్ అగప్పె<br>డయాగ్నోస్టిక్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9611602721 |

| | |
|---|---|
| పేరు | గౌరి మోహన్ పాత్రో |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | శివ శంకర రావు |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 14-ఫిబ్రవరి -1991 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5'9" |
| రంగు | |
| వృత్తి | వైజాగ్ సీ పోర్ట్<br>ప్రైవేట్ లిమిటెడ్ |
| చిరునామా | గౌతమ నగర్, పెందుర్తి<br>వేపగుంట, విశాఖపట్నం |
| ఫోన్ నంబర్. | 8790939798<br>9704579494 |

| | |
|---|---|
| పేరు | ప్రదీప్ కుమార్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | శ్రీనివాస్ కుమార్ |
| గోత్రం | శాండిలయముని |
| పుట్టిన తేది | 26-ఆగస్టు -1991 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5'5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | చెకింగ్ ఆఫీసర్ RGIA<br>విజిలెన్సు - ఇండిగో |
| చిరునామా | శానిటరియం,<br>సంతోష్ నగర్, రాజమండ్రి |
| ఫోన్ నంబర్. | 7396373571 |

| | |
|---|---|
| పేరు | రవి కుమార్ |
| ఇంటిపేరు | బండారు |
| తండ్రి పేరు | రామ కృష్ణ |
| గోత్రం | కశ్యపి వాత్రస్య |
| పుట్టిన తేది | 13-జనవరి -1985 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5'7" |
| రంగు | |
| వృత్తి | మేనేజర్ డెలాయిట్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9100953793 |

| | |
|---|---|
| పేరు | సంతోష్ |
| ఇంటిపేరు | బర్లి |
| తండ్రి పేరు | సత్తి రాజు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 4-నవంబర్ -1998 |
| నక్షత్రం | |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | వ్యాపారం - నిర్మాణం |
| చిరునామా | విశాఖపట్నం |
| ఫోన్ నంబర్. | 9618325609 |

| | |
|---|---|
| పేరు | రాజేష్ కుమార్ |
| ఇంటిపేరు | బెహరా |
| తండ్రి పేరు | |
| గోత్రం | |
| పుట్టిన తేది | 8-డిసెంబర్ -1985 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5'8" |
| రంగు | |
| వృత్తి | గ్రూప్ "బి" ఉద్యోగి<br>రైల్వే |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9046675383 |

| | |
|---|---|
| పేరు | నీలాచల్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బెహరా |
| తండ్రి పేరు | మల్లేశ్వర రావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 25-జూలై -1986 |
| నక్షత్రం | పూర్వాభాద్ర |
| ఎత్తు | 168 cm |
| రంగు | |
| వృత్తి | ఎయిర్ మాన్<br>ఇండియన్ ఎయిర్ ఫోర్స్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 6303023529<br>9346810618 |

| | |
|---|---|
| పేరు | మణి శ్యామ్ పాత్రో |
| ఇంటిపేరు | బెహరా |
| తండ్రి పేరు | బి ఎం పాత్రో |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 6-జూన్ -1992 |
| నక్షత్రం | అశ్లేష |
| ఎత్తు | 5'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | సాఫ్ట్‌వేర్ డెవలపర్ మై<br>క్రోసాఫ్ట్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 985530988 |

| | |
|---|---|
| పేరు | చిరంజీవి |
| ఇంటిపేరు | బెలగాం |
| తండ్రి పేరు | (స్వర్గీయ) వెంకట రావు |
| గోత్రం | ఉల్లేశ్వర |
| పుట్టిన తేది | 17-అక్టోబర్ -1986 |
| నక్షత్రం | |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | డిజిటల్ అసిస్టెంట్<br>సచివాలయం |
| చిరునామా | పార్వతీపురం<br>విజినగరం జిల్లా |
| ఫోన్ నంబర్. | 9182679634 |

| | |
|---|---|
| పేరు | మల్లికార్జున్ |
| ఇంటిపేరు | బెలగాం |
| తండ్రి పేరు | కామేశ్వర రావు |
| గోత్రం | ఉల్లేశ్వర |
| పుట్టిన తేది | 16-డిసెంబర్ -1990 |
| నక్షత్రం | శ్లేష |
| ఎత్తు | 5'5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | సాఫ్ట్‌వేర్ ఇంజనీర్<br>సైబేజ్ |
| చిరునామా | కొత్తపాలెం, గోపాలపట్నం,<br>విశాఖపట్నం |
| ఫోన్ నంబర్. | 9849254755 |

| | |
|---|---|
| పేరు | సాయి కిరణ్ |
| ఇంటిపేరు | భానూరు |
| తండ్రి పేరు | వేణు గోపాల రావు |
| గోత్రం | బరద్వాజ |
| పుట్టిన తేది | 4-అక్టోబర్ -1998 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5'7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | సీనియర్ అసిస్టెంట్<br>ఆరోబిందో ఫార్మా |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9849672549<br>9398661565 |

| | |
|---|---|
| పేరు | సాగర్ |
| ఇంటిపేరు | భోగేల |
| తండ్రి పేరు | బి.వి.జి.కృష్ణా రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 10-ఆగస్టు -1990 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | సామ్‌సంగ్ |
| చిరునామా | విజయనగరం |
| ఫోన్ నంబర్. | 8332950165 |

| | |
|---|---|
| పేరు | సంతోష్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బొందు |
| తండ్రి పేరు | గౌరి పట్నాయక్ |
| గోత్రం | గౌతమహా ముని |
| పుట్టిన తేది | 5-సెప్టెంబర్ -1991 |
| నక్షత్రం | |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | బిజినెస్ సేల్స్ &<br>మార్కెటింగ్ మెడిసిన్స్ |
| చిరునామా | కాంపో మాలిగం<br>కోతపేట, రాయగడ, ఒడిసా |
| ఫోన్ నంబర్. | 7978503068 |

| | |
|---|---|
| పేరు | వెంకట దుర్గా ప్రసాద రావు |
| ఇంటిపేరు | బెహరా |
| తండ్రి పేరు | బి.వి.మల్లేశ్వర్ రావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 30-మే -1985 |
| నక్షత్రం | చిట్టా |
| ఎత్తు | 5'4" |
| రంగు | |
| వృత్తి | మేనేజర్<br>లారెన్స్ & మాయో |
| చిరునామా | 16-237, పాత గోపాలపట్నం,<br>బాజీ జంక్షన్, విశాఖపట్నం |
| ఫోన్ నంబర్. | 9290692595 |



# మన సాంప్రదాయ సంపద

## కరణం భాష

మనలో కొంతమంది అది ఎప్పుడూ వినలేదు. కొంతమంది కి ఆ భాషలో మన పెద్దవాళ్ళు మాట్లాడే చిన్ననాటి తీపి జ్ఞాపకాలు ఉన్నాయ్. మనలో చాలా కొద్ది మంది దాన్ని నేర్చుకుని, నేటికీ ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారు.

అంతరించిపోతున్న ఒకప్పటి మన కరణాల వ్యావహారిక బాష యొక్క కొన్ని సరళమైన పదాలు, పదబంధాలను లేఖ ఇక్కడ మీకు అందిస్తున్నది, ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాము.

| తెలుగులో మాట / వ్యక్తము | కరణం భాషలో |
|---|---|
| 1. అమ్మ | మా |
| 2. నాన్న | బప్పో |
| 3. అన్న | భాయ్ |
| 4. పిన్ని | సన్నమ్మ |
| 5. చిన్నాన్న) | సన్నబప్పో |
| 6. పెదనాన్న | పెద్దబాప్పో |
| 7. ఇక్కడకు రండి | ఇంతా ఆసు |
| 8. కూర్చోండి | బొసు |
| 9. తినండి | కావ్వే |
| 10. వెళ్లడం | బాజౌసు న |
| 11. మాట్లాడడం | కొతా కొవ్ న |
| 12. కన్ను | అక్కి |
| 13. అన్నం తిన్నావా | బాతొ కైసి న |
| 14. వంట చేసావ | రండ వైజేసిన |
| 15. ఎమీ కూర చేసావు | కే తూనో రండుసు |
| 16. మజ్జిగ | చొల్లా |
| 17. పెరుగు | దొయి |
| 18. పాలు | దుదొ |
| 19. పరమాన్నం | ఖిరి |
| 20. ఆవకాయ | వడగా |
| 21. పులుసు | అంబిలా |
| 22. అన్నం | భత్తో |
| 23. యేడు కూరల పులుసు | శతకొడియా అంబిలా |
| 24. ఆడిద | వటకలి |
| 25. గారెలు | గారెనే |
| 26. బూరెలు | బొడానే |
| 27. పెసరపప్పు | మూగో |
| 28. బియ్యం | చావలో |
| 29. బెల్లం | గుడో |
| 30. బుర్ర | మొండో |

## సూర్య నమస్కారము

సూర్య నమస్కారము యోగాసనములను ప్రాణాయామమును రెండింటిని కలుపు సాధనము. అందుచే ఇది శిథీలీకరణ వ్యాయామమునకు యోగాసనములకు మధ్య వచ్చును. శరీరమును సడలపరచును. దానిని మిగిలిన ఆసనములకు ప్రాణాయామమునకు సిద్ధము చేయును. సాధారణముగ సూర్యున కెదురుగా నిలబడి సంధ్యా సమయములందు ఈ క్రింది మంత్రమును అభ్యసింతురు.

"హిరణ్మయేన ప్రాణిత సత్య వ్యాపి హితం ముఖ్యం


తత్త్వం పూషన్ అపావృణు సత్య ధర్మాయదృష్టయే "

"ఓ సూర్యదేవా ! నీ అరుణ బింబము పాత్రకు మూతవలె సత్యము యొక్క ద్వారమును మూసివేయుచున్నది. నన్ను సత్యము వైపునకు నడిపించుటకు దయచేసి నీ ద్వారమును తెరువుము "

సూర్య నమస్కారము చేయు పద్ధతులు ముఖ్యముగా రెండు. ఒక పద్ధతిలో 12, మరియొక పద్ధతిలో 10 గతులుండును. ఈ సూర్య నమస్కారము "ఓం" కారముతో ప్రారంభంపబడి, దానికి తగిన బీజమంత్రమును, తగిన సూర్యుని యొక్క నామముతో కలిపి ఈ క్రింది క్రమములో యుచ్చరించవలెను.

1. ఓం హ్రాం మిత్రాయనమః
2. ఓం హ్రీం రవయేనమః
3. ఓం హ్రూం సూర్యాయనమః
4. ఓం హ్రైం భానవేనమః
5. ఓం హ్రౌం ఖగాయనమః
6. ఓం హ్రః పూష్ణేనమః
7. ఓం ఓం హ్రాం హిరణ్య గర్భాయనమః
8. ఓం హ్రీం మారీచయే నమః
9. ఓం హ్రూం ఆదిత్యాయనమః
10. ఓం హ్రైం సవిత్రేనమః
11. ఓం హ్రౌ ఆర్కాయనమః
12. ఓం హ్రః భాస్కరాయనమః

- గుంపస్వామి కరకవలస, విజయనగరం.



## ఐక్యవేదిక విశేషాలు

# మన కార్యక్రమాల ప్రగతి

**నైపుణ్య అభివృద్ధి:** జనవరి 30న ఆద్యా గ్రూపు ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ శ్రీ అశోక్ రెడ్డి తో కలిసి మా తదుపరి సెషన్ జరిగింది. 10+2 సీఈసీ, ఎంఈసీ, బీఏ బీకాం చదువుతున్న/పూర్తి చేసిన విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ ఆప్షన్లపై ఆయన మాట్లాడారు. తమ సంస్థ విజయ గాథల నుంచి అత్యుత్తమ విధానాలను ఆయన పంచుకున్నారు. ఇంటర్న్ షిప్ ల సమయంలో విద్యార్థులకు వ్యాపార అనుభవం ఇవ్వడం ఒక కీలక అంశమని ఆయన నొక్కి చెప్పారు. ఇది ప్రస్తుత అవసరాలను బట్టి ఒక ఉద్యోగాన్ని ల్యాండ్ చేయడానికి విద్యార్థులను సిద్ధం చేస్తుందని మరియు వారి కాలేజీ కాలవ్యవధిలో మెరుగు పరుచోవలసిన నైపుణ్యాల గురించి కూడా వారికి అవగాహన కల్పిస్తుందని ఆయన నమ్మకం.

**వెబ్ సైట్:** మన వెబ్ సైట్ పని గమనణీయమైన వేగంతో జరుగుతోంది. ఇప్పటివరకు తయారైన ప్రోటోటైప్ జనవరిలో జరిగిన సమావేశాల్లో ఒకటి రెండు సార్లు ప్రేక్షకులకు ప్రదర్శించబడింది. త్వరలో వెబ్ సైట్ లాంఛనప్రాయంగా ఆవిష్కరించవచ్చని ఆశించవచ్చు.

**వివహ వేదిక:** జనవరిలో ప్రారంభించబడిన ఒక ముఖ్యమైన ప్రయత్నం పెళ్లి సంబంధాల అంశం. 'వివహ వేదిక' టీం ఆన్ గ్రౌండ్ వర్క్ ప్రారంభించి మన సమాజ సభ్యులను సంప్రదిస్తోంది. లేఖ లో కొన్ని పేజీలు కాబోయే వధూవరుల కొరకు కేటాయించడం జరుగుతుంది. ఇది మన వెబ్ సైట్ లో కూడా ఒక ముఖ్య భాగం. ఇందులో శోధన ప్రమాణాలు (సెర్ చ్ ఆప్షన్స్) వంటి అదనపు టూల్స్ అందించబడతాయి. అందరూ ఈ ప్రయత్నంలో భాగస్తులై, పెద్ద పూల్ ని నిర్మించాలని కోరుతున్నాం.



ఐక్యవేదిక అంకాత్మక బృందం

## లేఖ జట్టు

**ఉప సంపాదకులు**



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716
globalsistakaranam@rediffmail.com

**సహ సంపాదకులు**




రవి కరకవలస
96522 33372
GE.Kravi@gmail.com

**సహ సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939
jvcbabu@gmail.com

**కవర్ డిజైనర్**



రమాకాంత్ ఉరిటి
ఆంధ్ర ప్రదేశ్
70131 07433

**సంపాదకులు-ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com


**కరస్పాండెంట్ల బృందం**




సత్యనారాయణ మూర్తి పి.
తెలంగాణ
95058 13468



మహేశ్వర్ నాగమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400



బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101



నరసింహారావు మంత్రి
తెలంగాణ
87127 15448



నరేష్ దశిమంత్రి
తెలంగాణ
96405 67625

# లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరువున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.